సాక్షి 24|7

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 5-1-2018

నిత్య పూజలు షురూ..

యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో ఆరు రోజుల అనంతరం గురువారం నిత్యపూజలు తిరిగి ప్రారంభమయ్యాయి. అధ్యయనోత్సవాలు ఉండడంతో నిత్య కైంకర్యాలు నిలిపివేశారు.

-యాదగిరికొండ (ఆలేరు) - 6లో



అజ్ఞానం మూఢత్వం



విజ్ఞానం పెరుగుతున్నా ప్రజల్లో మూఢ నమ్మకాలు తగ్గడం లేదు. మంత్రాలు, బాణామతి, చేతబడుల నెపంతో దాడులు, హత్యలు, గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయి. జిల్లాలో కొంతకాలంగా జరుగుతున్న సంఘటనలే అందుకు నిదర్శనం. రెండు రోజుల క్రితం చౌటుప్పల్ మండలం తంగెడుపల్లిలో చోటు చేసుకున్న ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది. గతంలోనూ ఇదే మండలంలోని ఖైతాపురంలో ఇద్దరిని సజీవ దహనం చేశారు. ప్రజల్లో మూఢనమ్మకాలు తొలగించేందుకు అప్పట్లో కొంత మేరకు అవగాహన కార్యక్రమాలు జరిగినా మళ్లీ ఆగిపోయాయి.

ప్రాణాలు హరిస్తున్న దురాచారాలు

- జిల్లాలో పలు సంఘటనలు
- తాజాగా చౌటుప్పల్‌లో మంత్రాల నెపంతో ఇద్దరిని చెట్టుకు కట్టేసి కొట్టిన గ్రామస్తులు
- బాణామతి, చేతబడుల నెపంతో వణుకుతున్న మారుమూల పల్లెలు
- ప్రజలకు అవగాహన చర్యలు శూన్యం

సాక్షి, యాదాద్రి : రాజధాని హైదరాబాద్‌కు శివారులో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాను చేతబడి, బాణామతి వంటి మూఢ నమ్మకాలు పట్టి పీడిస్తున్నాయి. వీటిని ఆసరాగా చేసుకుని మంత్రగాళ్లు, భూత వైద్యులు గ్రామాల్లో వ్యాపారాన్ని నడుపుతున్నారు. మీకు చేతబడి చేస్తున్నారంటూ ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పించి.. భయాందోళనలు - మిగతా 2లో ▶



తంగెడుపల్లిలో తాతా, మనువడిని కట్టేసిన గ్రామస్తులు (ఫైల్)

శిశుగృహ..

పాపాలపుట్ట

చిన్నారుల బరువుపై అధికారుల మాయమాటలు

- తక్కువ బరువు, అనారోగ్య సమస్యలతోనే మృతిచెందారని ప్రచారం
- శిశుగృహలో చేరేనాటికి పిల్లల బరువు రెండు కేజీల పైమాటే
- పౌష్టికాహార లోపంతో బరువు కోల్పోయిన చిన్నారులు
- టెట్రా పాలు వికటించడంతో మరింత క్షీణించిన ఆరోగ్యం
- ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడి మృత్యుఒడికి చేరిన వైనం



నల్లగొండ : అనాథ శిశువులను అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించాల్సిన శిశుగృహ.. పాపాల పుట్టను తలపిస్తోంది. ముక్కుపచ్చలారని పసిమొగ్గలను పొట్టన పెట్టుకుంది. 'పౌష్టిక ఆహారం లోపమే' అన్న కఠోర వాస్తవాలను బయటి ప్రపంచానికి తెలియనివ్వకుండా మాయమాటలతో కప్పేస్తున్నారు. పాపపుణ్యాలు ఎరుగని 14మంది చిన్నారులు మృతిచెందడానికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన - మిగతా 2లో ▶

మృత్యు గృహ

శిశుగృహలో చిన్నారుల మరణాలకు సంబంధించి అధికారులు చేస్తున్న ప్రచారానికి, శిశుగృహలో పిల్లలను చేర్పించేనాటికి రికార్డుల్లో నమోదైన బరువు వివరాలు 'సాక్షి' చేతికి చిక్కాయి.

14 మంది చిన్నారుల హెల్త్ రిపోర్ట్ -10లో

మినీ FOCUS

సాగు చేద్దామా.. సేంద్రియ పత్తి!

- వివరాలు 11లో

ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుందని

బ్యాంక్ ఖాతా నుంచి రూ. 47,995 డ్రా

- వివరాలు 2లో

మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ అనితారామచంద్రన్



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

మహిళల ఆరోగ్య సమస్యలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. గురువారం స్థానిక డాల్ఫిన్ హోటల్‌లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు, వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కమర్షియల్ ఆలోచనలు మానుకుని శస్త్ర చికిత్సలకు పాల్పడకుండా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.

-సాక్షి, యాదాద్రి - వివరాలు 16లో


చేనేత.. ఎదురీత

సంక్షోభంలో కూరుకుపోయిన చేనేత పరిశ్రమ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పూర్వ వైభవం సంతరించుకుంది. ఏడాది కాలంగా వస్త్ర వ్యాపారం ఊపందుకుంది. కానీ, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలతో చేనేత సంఘాలు ఎదురీదక తప్పడం లేదు. పూర్తిస్థాయిలో మంజూరు కాని క్యాష్ క్రెడిట్ రుణాలు.. టెస్కో, ఆప్కో నుంచి విడుదల కాని బకాయిలు.. పేరుకుపోతున్న వస్త్ర నిల్వలు వెరసి తగినంత పెట్టుబడి లేక సంఘాల నిర్వహణ భారంగా మారింది. కార్మికులకు చేతినిండా పని కల్పించలేని పరిస్థితి నెలకొంది.

-భూదాన్‌పోచంపల్లి (భువనగిరి)

- క్షేత్ర స్థాయిలో అందని ప్రోత్సాహం
- అరకొరగా క్యాష్ క్రెడిట్ రుణాలు
- కొనుగోలు చేసిన వస్త్రాలకు సకాలంలో అందని బిల్లులు
- పేరుకుపోయిన బకాయిలు
- భారంగా మారిన సంఘాల నిర్వహణ

భూదాన్‌పోచంపల్లి : యాదాద్రి భువనగిరి జిల్లాలో 41 చేనేత సహకార సంఘాలు ఉండగా.. వాటిలో 35 వరకు క్రియాశీలంగా పని చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఐదు వేల మగ్గాలు పని చేస్తుండగా వాటిపై 11వేలకు పైగా చేనేత కార్మికులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న ప్రోత్సాహంతో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు - మిగతా 2లో ▶



అంగన్‌వాడీ కేంద్రాలు

మరింత పరిపుష్టి

- పోషకాహారానికి పెరిగిన నిధులు
- ఒక్కో చిన్నారికి రూ.2
- గర్భిణులు, బాలింతలకు రూ.2.50కి పెంపు
- పోషకాహారలోపాన్ని అధిగమించేందుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు



అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. పౌష్టికాహారం కోసం ప్రస్తుతం ఇస్తున్న నిధులను పెంచింది. అంతేకాకుండా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తీసుకునే చర్యలపై సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.

-ఆలేరు - వివరాలు 16లో

అజ్ఞానం.. మూఢత్వం..!

▶ **మొదటి పేజీ తరువాయి**

సృష్టించి వారి నుంచి వేలాది రూపాయలు దండుకుంటున్నారు.

విరుగుడు ఇలా చేస్తున్నారు..

భూత వైద్యులు గ్రామాల్లో పెద్ద వ్యాపార వ్యవస్థను నడుపుతున్నారు. నల్లకోడి, పసుపు, కుంకుమ, కోడి గుడ్లు, నిమ్మకాయలతో ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారు. కొన్ని చోట్ల భయాన్ని కలిగించి గ్రామాల్లో జరిగే దాడులకు పరోక్షంగా ప్రత్యక్షంగా కారణమవుతున్నారు. చేతబడి చేశారని చెప్పి కొందరిపై అపోహలు కల్పించడంతో వారిని గ్రామంలో దోషులుగా నిలబెడుతున్నారు. చెట్లకు కట్టేసి చితక బాదడం, రాళ్లతో కొట్టడం, వివస్త్రలను చేయడం, చంపేయడం, నోటిలో పళ్లు పీకడం వంటి దారుణాలకు ఒడిగడుతున్నారు.

జిల్లాలో కొన్నేళ్లుగా జరిగిన ఘటనలు కొన్ని

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామపంచాయతీ మధిర గ్రామమైన ఖైతాపురంలో ఏడేళ్ల క్రితం మంత్రాల నెపంతో జరిగిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచనలం రేపింది. ఐదు వందల జనాభా కలిగిన ఈ గ్రామంలో జనాలకు, పశువులకు మంత్రాలు చేసి చంపుతున్నారన్న ఆరోపణతో గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధులను స్థానికులంతా కలిసి సజీవదహనం చేశారు. ఈ ఘటన 2010 అక్టోబర్ 15న చోటు చేసుకుంది. రెక్కాడితే గాని డొక్కాడని ఈ ఇద్దరి మృతితో వారి కుటుంబాలు చిన్నాభిన్నామయ్యాయి. అదే విధంగా రాజాపేట మండలం జ్వాలలో 2010లో మంత్రాల నెపంతో బత్తుల ఎల్లయ్యను గ్రామస్తులు తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

తాజాగా తంగడపల్లిలో...

చౌటుప్పల్ మండలం తంగడపల్లిలో నాలుగు రోజుల క్రితం మరో ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిత్రాల మల్లయ్య(70), ఆయన మనవడు చిత్రాల సురేష్(17)కు మంత్రాలు వస్తాయనే నెపంతో గ్రామస్తులు వారిని చెట్టుకు కట్టేసి కొట్టారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

కేసులు నమోదు చేయాలి



మంత్రాల నేపంతో దాడులు చేస్తున్న వారిపై రాజస్థాన్ తరహాలో చట్టం తేవాలి. మూఢ నమ్మకాలను నమ్మొద్దని ప్రజలను చైతన్యవంతం చేసే కళారూపాలు ప్రదర్శన జరగాలి. స్వచ్ఛంద సంస్థలు, సామాజిక బాధ్యతగా గుర్తించి మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలి. **– కొడారి వెంకటేశ్, ప్రజాసైన్స్ వేదిక జిల్లా అధ్యక్షుడు**

ప్రజల్లో చైతన్యం కల్పిస్తాం



శాస్త్ర, సాంకేతికంగా సమాజం దూసుకుపోతున్న తరుణంలో మంత్రాల పేరుతో దాడులు జరగడం దురదృష్టకరం. ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలకు రూపకల్పన చేస్తాం. చౌటుప్పల్ తోపాటు డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఇందుకోసం జనవిజ్ఞాన వేదికతో మాట్లాడుతాం. లేని పక్షంలో నల్లగొండకు చెందిన పోలీస కళాజాతను పిలిపించే ఆలోచనలో ఉన్నాం. చైతన్యం ఎక్కువగా లేకపోవడం, నిరక్ష్యరాస్యులు గ్రామాల్లో ఇలాంటి వాటికి ఆజ్యం పోయడంతో అలజడి మొదలవుతుంది. ప్రజలను చైతన్యం చేసే వరకు కార్యక్రమాలు చేపడుతాం.

–రామోజు రమేష్, ఏసీపీ, చౌటుప్పల్

శిశుగృహ.. పాపాలపుట్ట

▶ **మొదటి పేజీ తరువాయి**

కారణమని తెలిసినప్పటికీ ఉన్నతాధికారులు నోరుమెదపడం లేదు. చనిపోయిన పిల్లలు బరువు తక్కువ ఉన్నారని, అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించకుండా శిశుగృహలో వదిలేస్తున్నారని విషపు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి శిశుగృహలో చేర్పిస్తున్న పిల్లల బరువు రికార్డుల్లోకి ఎక్కించిన తర్వాతే వారి సం రక్షణ చర్యలు చేపడుతారు. ఈ విధంగా చనిపోయిన 14 మంది పిల్లల బరువు శిశు గృహలో చేర్పించేనాటికే రెండు కేజీల పైబడి ఉన్నారు. ఒకరిద్దరు మినహా పిల్లలందరూ రెండు కేజీలు దాటి ఉన్నారు. అయితే కొన్నేళ్లుగా చోటుచేసుకోని వరుస మరణాలు ఆకస్మికంగా ఎందుకు జరిగాయా అనే కోణంలో ఆరాతీస్తే పౌష్టికాహార లోపమే ప్రధాన కారణమని తెలుస్తోంది. కొన్నేళ్లుగా అపోలో ఫార్మా నుంచి సరఫరా అవుతున్న జీరోలాక్ట్, లాక్టోజన్ వంటి పాల డబ్బాలను వినియోగించిన అధికారులు ఉన్నపళంగా బంద్ చేశారు. ఆరు మాసాలు దాటిన పిల్లలకు వాడే సుప్రబాత్ టెట్రాపాల ప్యాకెట్లను ప్రయోగించారు. దీంతో శిశువుల ఆరోగ్యం క్షీణించి బరువు కోల్పోయారు. పిలలకు టెట్రాపాలు వాడాలని అధికారులే లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. వైద్యుల సలహాలను పాటించకపోవడం, తరచూ వైద్యులను మార్చడం, పిల్లలు చనిపోతున్న విషయాన్ని ఉన్నతాధికారుల వరకు వెళ్లనివ్వకుండా ఏకపక్ష నిర్ణయాలతో ప్రాణాలు తీశారు. మరణాలకు సంబంధించి అధి కారులు చేస్తున్న ప్రచారానికి, శిశుగృహలో పిల్లలను చేర్పించేనాటికి రికార్డుల్లో నమోదైన 11మంది పిల్లల బరువు వివరాలు 'సాక్షి' చేతికి చిక్కాయి. పౌష్టికాహారం నిలిపేసి, టెట్రాపాలు పట్టించడంతో అనారోగ్యానికి గురైన పిల్లలను వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పారు. అప్పటికే ఆరోగ్యం క్షీణించి బరువు కోల్పోయిన చిన్నారులు రోజుల తరబడి ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడి చివరకు మృత్యుఒడిలో చేరారు.



టెట్రా పాల ప్యాకెట్‌లకు అనుమతిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వు ప్రతి

ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుందని..

మోత్కూరు: ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుందని కార్డు నంబర్ అడిగి ఖాతాలోంచి ఆన్‌లైన్‌లో రూ.47,995 కాజేసిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చే సుకుంది. బాధితుడి కథనం ప్రకారం మల్లేపల్లి మండలం పెద్దతండాకు చెందిన కట్రావత్‌రామచందర్ కొంతకాలంగా మోత్కూరులోని పోతాయిగడ్డ వద్ద స్వీట్‌హౌస్ నిర్వహిస్తున్నాడు. రామచందర్‌కు నల్లగొండలోని ఎస్‌బీఐలో ఖాతా ఉంది. ఇతడి ఏటీఎం కార్డు పోవడంతో 15 రోజల క్రితం కొత్తది తీసుకున్నాడు. ఇతని ఖాతాలో మొత్తం రూ.52 837.28 ఎల్ఐసీ డబ్బులు ఉ న్నాయి. దీంతో 8298919080 అనే మొబైల్ నంబర్‌తో ముంబయి నుంచి మాట్లాడుతున్నానని, ఏటీఎం కొత్తది బ్లాక్ అవుతుందని కార్డుకు రెండు వైపులా ఉన్న నం బర్లను చెప్పాలని అడిగారు. దీంతో రామచందర్ వారి మాటలు నమ్మి నంబర్లు చె ప్పాడు. మీ ఫోన్‌కు మెసేజ్ ద్వారా వచ్చిన నంబర్‌ను చెప్పమనడంతో బాధితుడు అది కూడా తెలియజేశారు. అనంతరం రూ. 3,999, రూ.3,999, రూ.19,999, రూ. 9,999, రూ.9,999 ఐదు పర్యాయాలు ఆన్‌లైన్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తి డ్రా చేశారు. ఖాతాలోనిరూ. 52,837.28 లలో రూ. 47,995 డ్రా కావడంతో రూ. 4,842.28 ఖాతాలో బ్యాలెన్స్ మిగిలింది. అనుమానం వచ్చి బాధితుడు స్టేట్‌మెంట్ తీసి చూడగా రూ. 47,995 డ్రా కావడంతో అవాక్కయ్యాడు.



జరిగిన మోసాన్ని తెలియజేస్తున్న బాధితుడు

చేనేత.. ఎదురీత

▶ **మొదటి పేజీ తరువాయి**

మార్కెట్లో మంచి క్రేజీ వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి ప్రతి రోజూ జిల్లాకు వచ్చి నేరుగా వస్త్రాలను కొనుగోలు చేసే కస్టమర్ల సంఖ్య పెరిగింది. అంతేకాకుండా ఆన్‌లైన్ ద్వారా విక్రయాలు పెరిగాయి. జిల్లాలోనే పేరొందిన పోచంపల్లి చేనేత సహకార సంఘం 2016–17 సంవత్సరానికి రూ.6.44 కోట్ల టర్నోవర్ సాధించింది. మూడేళ్ల క్రితం రూ.2.92 కోట్ల ఉండగా, ప్రస్తుతం వ్యాపారం మూడింతలు పెరిగింది. కానీ, అదే స్థాయిలో అధికారులు క్యాష్ క్రెడిట్ రుణాలు మంజూరు చేయడం లేదు. రెండేళ్ల క్రితం రూ.1.30 కోట్లు క్యాష్ క్రెడిట్ రుణాలు ఇవ్వగా ప్రస్తుతం వాటిని రూ.89 లక్షలకు తగ్గించారు. ఎన్‌డీఆర్ పరిమితి రూ.8 కోట్ల వరకు ఉన్న క్యాష్ క్రెడిట్ రుణాల మంజూరీలో భారీగా కోత విధించారు. జిల్లాలోని చాలా సంఘాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

రూ.కోట్లలో బకాయిలు

చేనేత సహకార సంఘాల నుంచి టెస్కో, ఆప్కో సంస్థలు వస్త్రాలను కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఒక్కో సంఘానికి రూ.లక్షల్లో బకాయిలు ఉన్నాయి. అంతేకాకుండా టెస్కో, ఆప్కో సంస్థలు ఆరు నెలలు, ఏడాదికోసారి వస్త్రాలను కొనుగోలు చేస్తుండడంతో చేనేత సహకార సంఘాల్లో కోట్ల రూపాయల విలువైన వస్త్ర నిల్వలు పేరుకుపోయాయి. పోచంపల్లి సంఘంలో రూ.1.30 కోట్లు, కోయలగూడెంలో రూ.70లక్షలు, చౌటుప్పల్‌లో రూ.40 లక్షలు, భువనగిరిలో రూ. 50 లక్షలు, రామన్నపేటలో రూ.40లక్షలు, భోగారం సంఘంలో రూ.16 లక్షలు విలువ చేసే స్టాక్ పేరుకుపోయింది. మిగతా సంఘాల్లోనూ వస్త్ర నిల్వలు ఉన్నాయి. వస్త్ర నిల్వలు పేరుకుపోవడం, బకాయిలు చేతికందకపోవడంతో సంఘాలు కార్మికులకు చేతినిండా పని కల్పించలేకపోతున్నాయి. అలాగే సంఘాల నిర్వహణ, ముడి సరుకుల కొనుగోలు కష్టతరంగా మారింది.

క్యాష్ క్రెడిట్ తగ్గించారు



మా సంఘానికి వస్త్రోత్పత్తి ప్రకారం రూ.40 లక్షల వరకు క్యాష్ క్రెడిట్ ఇవ్వాలి. కానీ, కేవలం రూ.25 లక్షలే ఇచ్చారు. పెంచాలని అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదు. అలాగే ఆప్కో రూ.33లక్షలు, టెస్కో రూ.10లక్షలు వరకు బిల్లులు బకాయిలున్నాయి. సకాలంలో బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నాం. సంఘంలో స్టాక్ రూ.50 లక్షల వరకు ఉంది. ఇలాంటి పరిస్థితులలో కార్మికులకు పని కల్పించడం కష్టంగా మారింది.

–గర్ధాస్ బాలయ్య, టెస్కో డైరెక్టర్, సహకార సంఘం అధ్యక్షుడు, భువనగిరి

వెంటనే డబ్బులు ఇస్తలేరు



సంఘంలో చీరలు అమ్మినా వెంటనే డబ్బులు చెల్లిస్తలేరు. 15 రోజుల నుంచి 20 రోజులు గడిస్తే తప్ప చెల్లింపులు చేస్తలేరు.అలాగే నూలు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. దాంతో ఐదారు రోజులు ఖాళీగా కూర్చుంటున్నాం. పెట్టుబడి లేక నూలు సరిగా తెప్పిస్తలేమని సంఘం వాళ్లు అంటున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలి.

–పెండెం వైకుంఠం, చేనేత కార్మికుడు, పోచంపల్లి

కేంద్ర తాగునీటి కార్యదర్శికి ఎంపీ వినతి

చౌటుప్పల్ : ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ గురువారం కేంద్ర తాగునీటి కార్యదర్శి పరమేశ్వరన్ అయ్యిరన్‌ను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో సర్వే నంబరు 486లో ఐదెకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశోధనా కేంద్రానికి కేటా యించామని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ అధికంగా ఉండి నిత్యం నరకం చవిచూస్తున్న ఈ ప్రాంతానికి మేలు జరగాలంటే తక్షణమే పరిశోధన కేంద్రం పనులు ప్రారంభించాలని కోరారు.



వినతిపత్రం ఇస్తున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్

పాఠశాలను తనిఖీ చేసిన సెంట్రల్ టీం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాలను గురువారం కేంద్ర బృందం తనిఖీ చేసింది. పాఠశాల నిర్వహణ, త్రీ ఆర్స్, సీసీఈ విధానం, విద్యార్థుల ప్రగతిపై తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీం ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు జోసెఫ్, ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, మాధవరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా ఆయన గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ముగ్గురి బలవన్మరణం

- ఉరివేసుకొని ఇద్దరు, పురుగుల మందు తాగి ఒకరు..
- సంస్థాన్ నారాయణపురం, రామన్నపేట, మాడుగులపల్లి మండలాల్లో ఘటనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురువారం వేర్వేరు చోట్ల ముగ్గురు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఉరివేసుకొని ఇద్దరు, పురుగులమందు తాగి ఒకరు మృతిచెందారు. ఘటనల వివరాలు..

'సారీ ..అమ్మ, నాన్న చనిపోతున్నా..'



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం(మునుగోడు) : 'సారీ..అమ్మ, నాన్నా నేను చనిపోతున్నాను' అంటూ తన నోట్‌బుక్‌లో రాసి ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని చిమిర్యాల లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆరుట్ల సోమయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రెండవ కూతురు కీర్తి(16) చౌటుప్పల్‌లోని చైతన్య కళాశాలలో సీఈసీ గ్రూప్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. చదువులో కూడా ప్రతిభావంతురాలు. కళాశాల స్థాయిలో షీ టీంలో సభ్యురాలు. గురువారం కళాశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. ఇంట్లో ఎవరులేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందింది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కీర్తి తన నోటు బుక్‌లో సారీ..అమ్మ, నాన్నా నేను చనిపోతున్నాను అని రాసింది. మృతికి కారణాలు తెలియలేదు. ఎస్‌ఐ మల్లీశ్వరీ, ఏఎస్‌ఐ శ్రీనివాస్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలించాడని..



బాలక్రిష్ణ మృతదేహం

రామన్నపేట(నకిరేకల్) : తండ్రి మందలించాడని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి మండలంలోని దుబ్బాక గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక గ్రామానికి చెందిన గట్టు లింగయ్యకు నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. జీవాలను(మేకలను) పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. చిన్న కుమారుడైన గట్టు బాలక్రిష్ణ(18) పదవ తరగతి వరకు చదివి తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. వారం రోజులుగా మేకలను మేపడానికి ఆలస్యంగా విడుస్తుండడంతో ఈనెల 3న ఉదయం తండ్రి బాలక్రిష్ణను మందలించాడు. మధ్యాహ్న సమయంలో బాలక్రిష్ణ మేకలను గుంజల నుంచి విడిచి పక్కనే ఉన్న పొలంలోకి తోలుకెళ్లాడు. తండ్రి మందలింపుతో మనస్తాపానికి గురైన బాలక్రిష్ణ పొలంలో ఉన్న చింతచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం మేకలు మాత్రమే వచ్చాయి. మేకలను కట్టేసే గుంజలలో ఒకదాని తాడు లేకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు పొలంవద్దకు వెళ్లిచూడగా బాలక్రిష్ణ చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అదేరాత్రి సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుడి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ బి.నాగన్న తెలిపారు.

గడ్డదోరిగూడెంలో వృద్ధుడు..



గురువయ్య మృతదేహం

మాడుగులపల్లి(నల్లగొండ) : పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం మండల కేంద్రంలోని గడ్డదోరిగూడెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడుగులపల్లి గ్రామపంచాయతీ ఆవాస గ్రామం గడ్డదోరిగూడెనికి చెందిన కోడూరి గురువయ్య(64) గురువారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం బావివద్దకు వెళ్లాడు. అక్కడ పురుగులమందును సేవించాడు. దీనిని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో 108వాహనంలో నల్లగొండ జిల్లా కేంద్రాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కాగా ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్‌గౌడ్ తెలిపారు.

పాముకాటుతో విద్యార్థిని మృతి



నవ్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

అడ్డగూడూరు(తుంగతుర్తి) : పాముకాటుతో ఓ విద్యార్థిని మృతిచెందింది. ఈ సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరుకు చెందిన జోగు మల్లయ్య, సైదమ్మల కుమార్తె జోగు నవ్య(15) గురువారం ఉదయం ఇంట్లో పనులు చేస్తుండగా పాము కాటువేసింది. దీంతో నవ్య అక్కడికక్కడే కుప్పకూలడంతో తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించినట్లు తెలిపారు. అక్కడి నుంచి తిరుమలగిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడకూడా పరిస్థితి విషమించిదని చెప్పడంతో భువనగిరిలోని ఏరియాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నవ్య తిరుమలగిరి మండలంలోని ఆదర్శ పాఠశాలలో 10 తరగతి చదువుతుంది. మృతి చెందిన విషయం తెలవడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మృతదేహన్ని సందర్శించి కన్నీరు పెట్టుకున్నారు.

వీడిన హత్యకేసు మిస్టరీ ?

- జిల్లేడుచెల్క గ్రామశివారులో లభ్యమైన శవం నాగరాజుదిగా గుర్తింపు
- ప్రియుడికి డబ్బులిచ్చి హత్యచేయించిన భార్య
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

చౌటుప్పల్(మునుగోడు) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన జిల్లేడుచెల్క పరిధిలో గత నెల 31న సాయంత్రం లభించిన యువకుడి మృతదేహానికి సంబంధించిన కేసు మిస్టరీ గురువారం వీడింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు (32) హత్య జరిగిన తీరు, కారణాలు సభ్యసమాజానికి తలవంపులు తెచ్చేదిగా ఉంది. సొంత భార్యనే ఈ తతంగాన్ని నడిపించింది.ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను కాటికి పంపింది. హత్య ఘటనలో పాల్గొన్న యువకుడు గురువారం గొంతుకొసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నాగరాజుకు భార్య జ్యోతితోపాటు మూడేళ్ల కుమార్తె ఉన్నారు. కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లోని కాటేదాన్ ప్రాంతంలో కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడితో జ్యోతికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తమకు అడ్డుగా వస్తున్నాడని భావించిన జ్యోతి తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగా తన ప్రియుడైన కార్తీక్‌కు కొంత డబ్బు ఇచ్చి తన భర్తను అంతమొందించాలని చెప్పింది. దీంతో కార్తీక్ తన మిత్రులైన దీపక్, యాసీన్, నరేష్‌లను సంప్రదించాడు. హత్యకు అనువైన రూపకల్పన తయారు చేశారు. దావత్ పేరుతో గత డిసెంబర్ 31న అంతా ఒక దగ్గర కలిశారు. అదును చూసి నాగరాజు గొంతు నులిమారు. దీంతో అతను ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే శవాన్ని కారులో వేసుకొని 65వ నంబరు జాతీయ రహదారి వైపు వచ్చారు. అనువైన స్థలం కోసం వెదకసాగారు. చివరకు జిల్లేడుచెల్క వచ్చారు. అక్కడ నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి శవాన్ని కంపచెట్లల్లో పడేసి ఏమీ తెలియనట్టు వెళ్లిపోయారు.



నాగరాజు మృతదేహం(ఫైల్)

ఘటనలో పాల్గొన్న యువకుడి ఆత్మహత్యాయత్నం

ఈ హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తుల్లోని నరేష్ అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించి పోలీసులు నాగరాజు భార్యతోపాటు, తన మిత్రులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో నరేష్ తీవ్రంగా భయపడ్డాడు. తనను సైతం అరెస్టు చేస్తారేమోనని ఆందోళనకు గురై అల్వాల్ ప్రాంతంలో గొంతు కోసుకున్నాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా పోలీసులు వెల్లడించలేదు. శుక్రవారం వెల్లడించనున్నట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

- కుటుంబ సభ్యులను ఓదార్చిన కోమటిరెడ్డి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నల్లగొండ రూరల్ : విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం నల్లగొండ మండలం అనంతారంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దుబ్బాక సతీష్(20) ఏఎమ్మార్పీ మైనర్ కాలువలో మోటారు ద్వారా వ్యవసాయ పొలానికి నీరందిస్తున్నాడు. నీరందకపోవడంతో కాల్వలో ఉన్న మోటారును సరిచేస్తుండగా విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బాధిత రైతు కుటుంబాన్ని ఓదార్చారు. రైతు కుటుంబానికి అండగా ఉంటామని, సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

చౌటపల్లిలో యువకుడు..



మృతుడు నరేష్

మఠంపల్లి(హుజూర్‌నగర్) : విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని చౌటపల్లిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టపాకుల సోమయ్య ఏకైక కుమారుడు నరేష్ (29) శుక్రవారం ఉదయాన్నే వరిపొలం నాట్లు వేసే పని ఉండడంతో పొలానికి నీరుపెట్టేందుకు వెళ్లాడు. గురువారం సాయంత్రం పొలం వద్ద వ్యవసాయ విద్యుత్ మోటార్ మరమ్మతులకు గురికావడంతో మోటార్‌ను పరిశీలిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఎనిమిది నెలల క్రితమే వివాహమైంది. ఒక్కగానొక్క కొడుకు విద్యుదాఘాతంతో మృతిచెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

రోడ్డుప్రమాదంలో యువకుడి దుర్మరణం

మునగాల : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన జాతీయ రహదారిపై మండలంలోని ఎస్‌ఎంపేట శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. చివ్వెంల మండల కేంద్రానికి చెందిన మేరిగ సందీప్(18) ద్విచక్ర వాహనంపై చిలుకూరు మండలం ఆచెర్లగూడెం గ్రామంలో జరిగిన ఓ వేడుకలో పాల్గొన్నాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో జాతీయ రహదారిపై ఎస్‌ఎంపేట శివారులో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ ఎడమచేయి తెగిపడి పది అడుగుల దూరంలో పడింది. మృతుడి దగ్గర లభించిన సెల్ ఆధారంగా అతడి కుటుంబసభ్యులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు మునగాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ప్రమాదానికి కారణం ఓ ట్రాక్టర్‌గా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

కేతేపల్లి(నకిరేకల్) : గుర్తుతెలియని కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈసంఘటన కేతేపల్లిలో 65 నంబరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేతేపల్లికి చెందిన జటంగి ఎర్రసోడయ్య(60) స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో గల జంక్షన్ వద్ద జాతీయ రహదారిని దాటుతున్నాడు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని ఇన్నోవా కారు ఢీకొట్టింది. ఈప్రమాదంలో సోడయ్య రోడ్డుపై దూరంగా ఎగిరి పడడంతో తలకు, కాళ్లకు బలమైన గాయాలు తగిలాయి. సోడయ్యను సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి అదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతేపల్లి ఎస్‌ఐ రజనీకర్ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.2°/15.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సేడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



కేజీవీల్స్ వాడకం.. జాగ్రత్తలు

చింతలపాలెం(హుజూర్‌నగర్):

ట్రాక్టర్ డ్రైవర్లు పొలం తొందరగా దున్నాలనే ఆత్రుతతో ఇష్టమొచ్చినట్లు దున్నుతుంటారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. పొలంలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ట్రాక్టర్ సులువుగా అటూ.. ఇటూ తిరగగలుగుతుంది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ. సరైన నైపుణ్యం లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణం కావచ్చు. కేజీవీల్స్‌కు సమాన బరువును ట్రాక్టర్ ముందు బంపర్‌పై ఉంచితే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని సూచిస్తున్నారు.. చింతలపాలెం వ్యవసాయాధికారి ఎస్‌కే. జావెద్. కేజీవీల్స్ ఉపయోగాలు, వాటి వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే..



కేజీవీల్స్‌తో మడిని సిద్ధంచేస్తున్న డ్రైవర్

ప్రమాదాలకు కారణాలు..



- పొలాలన్నీ ఒకేవిధంగా సమాంతరంగా ఉండవు. నీటితో నిండిన భూమి ఎలాంటిదో డ్రైవర్ గుర్తించకపోవడం.
- పొలంలో దున్నిన కొద్దీ అక్కడక్కడా గుంతలు ఏర్పడతాయి. వాటిని గుర్తించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి.
- గట్టి ప్రదేశానికి వెళ్లడానికి డ్రైవర్లు యాక్సిలేటర్‌ను ఎక్కువగా ఇస్తుంటారు. బరువంతా కేజీవీల్స్‌పై పడడంతో ముందు టైర్లు బరువు లేకపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడే ప్రమాదం ఉంది.
- పొలం చివరి మూలల్లో ఎక్కువసార్లు కేజీ వీల్స్ నడుస్తాయి. దీంతో అక్కడ లోతుగా తయారవుతుంది. వేగంగా వెళ్లే క్రమంలో ట్రాక్టర్ దిగబడి బోల్తా పడే అవకాశం కూడా ఎక్కువగా ఉంది.
- డ్రైవర్లకు నైపుణ్యం లేకపోవడం, ఓవర్ స్పీడ్‌తో పొలం దున్నడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. స్పీడ్‌గా దున్నే క్రమంలో లోతు పెరిగిన కొద్దీ ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువగా ఆస్కారం ఉందని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మామూలుగా 20–25 సెంటీమీటర్ల లోతు కంటే ఎక్కువ లోతు వెళ్తే ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని వారు పేర్కొంటున్నారు.



ఎస్‌కే. జావేద్, ఏఓ, చింతలపాలెం

డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కేజీవీల్స్ బిగించేటప్పుడు తప్పనిసరిగా వెనుక టైర్లు సమానస్థాయిలో ట్రాక్టర్ బంపర్ ముందు వెయిట్ (బరువు) బిళ్లలు వేసుకోవడం ఉత్తమం.
- బరువు ఎక్కువైతే మైలేజ్ తక్కువ వస్తుందనే ఉద్దేశంతో బరువులు పెట్టడం లేదు. ఇది సరికాదు.
- ట్రాక్టర్ కండీషన్‌ను పొలంలోకి దిగక ముందే పరిశీలించాలి. ఒకే వేగంతో ట్రాక్టర్ నడపాలి. యజమానుల మెప్పుకోసం వేగం పెంచొద్దు. మూల మలుపుల వద్ద వేగం తగ్గించాలి.
- కేజీవీల్స్‌తో దున్నేటప్పుడు ట్రాక్టర్‌కు కల్టీవేటర్ అమర్చుకోవాలి. ఇది ఉంటే బోల్తా పడే అవకాశాలు తక్కువ.
- కేజీవీల్స్‌తో పని ముగియగానే వాటిని విప్పి ఒక పక్కన పెట్టుకోవాలి.

తీగజాతి కూరగాయల పంటల్లో సస్యరక్షణ చర్యలు

పక్షికన్ను తెగులు : తీగజాతి కూరగాయలైన బీర, సొర, కాకర, పొట్ల పంటలకు చలికాలంలో పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఎక్కువగా ఉంది. కావున రైతులు ముందస్తుగానే దీనిని గమనించుకుని తగిన నివారణ చర్యలు చేపట్టాలి.

ఈ తెగులు ఆశించడం వల్ల ఆకులపై, కాయలపై గుండ్రని చిన్న మచ్చలు ఏర్పడి, ఆకులు ఎండి రాలిపోతాయి ఈ తెగులు నివారణకు, తెగులును గమనించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. ఈ విధంగా చేస్తే చలికాలంలో తీగజాతి కూరగాయల పంటలను కాపాడుకోవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	రూ. 167	రూ. 192

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.


ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు





భువనగిరి: వలిగొండ మండల కేంద్రంనుంచి దాసిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నాణ్యత నిర్మాణ లోపం వల్ల శిథిలమైంది. దీంతో వాహనదారులకు గ్రామస్తులకు ఇబ్బందిగా మారింది. సీసీ రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని కోరుతున్నాం.

- ఫొటో పంపినవారు: పవన్‌కుమార్, దాసిరెడ్డిగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99492 36458

ముమ్మరంగా డబుల్‌రోడ్డు పనులు

- 70శాతం పనులు పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

భూదాన్‌పోచంపల్లి:

పోచంపల్లి నుంచి బీబీనగర్ వరకు నిర్మిస్తున్న డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వం గత రెండేళ్ల క్రితం పోచంపల్లి నుంచి బీబీనగర్ వరకు గల 16 కిలోమీటర్ల రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చుటకు రూ. 21 కోట్ల నిధులను మంజూరు చేసింది. మార్చి 2016లో బీబీనగర్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి, భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలతో కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ప్రజల నుంచి వస్తున్న నిరసనల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని రోడ్డు పనులను పూర్తి చేయాలని తీవ్ర ఒత్తిడి పెంచడంతో నెల రోజులుగా రోడ్డు పనులు సాగుతున్నాయి.



పూర్తయిన రోడ్డు

70శాతం పనులు పూర్తి..

పోచంపల్లి నుంచి బీబీనగర్ డబుల్ రోడ్డు విస్తరణ పనులు 70శాతం పూర్తయ్యాయి. వీటిలో బీబీనగర్ నుంచి రుద్రవెల్లి వరకు, ఇటు పోచంపల్లి మండల కేంద్రం నుంచి ముక్తాపూర్ రైస్‌మిల్లు వరకు మొత్తం 11.50 కిలోమీటర్లు పనులు పూర్తయ్యాయి. అలాగే మొత్తం 46 కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా, అందులో 32 కల్వర్ల నిర్మాణాన్ని పూర్తిచేశారు. ప్రస్తుతం ముక్తాపూర్ నుంచి జూలూరు వరకు మట్టి, లెవలింగ్ పనులు జరుగుతున్నాయి. మరో రెండు నెలలో పనులను పూర్తి చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. ఎట్టకేలకు



రోడ్డుపనులు చేస్తున్న సిబ్బంది

డబుల్‌రోడ్డుకు మోక్షం లభిస్తుండటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో పూర్తి చేస్తాం



బీబీనగర్ నుంచి పోచంపల్లి వరకు డబుల్ రోడ్డు పనులను చేపట్టాం. ప్రస్తుతం 70శాతం పనులు పూర్తయ్యాయి.త్వరలో మిగతా పనులు పూర్తి చేస్తాం.

– శ్రీనివాసరావు, ఆర్అండ్‌బీ ఏఈ

న్యూస్ బాక్స్

మున్సిపాలిటీని అగ్రభాగంలో నిలపాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రభాగాన నిలపాలని మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సాక్షి భువనగిరి జోన్‌లో గురువారం ప్రచురితమైన 'నిరుపయోగంగా చెత్త డబ్బాలు' అనే శీర్షికకు మున్సిపాలిటీ అధికారులు స్పదించారు. గురువారం భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 30 వార్డులకు ప్రతి అధికారికి మూడు వార్డుల చొప్పున పది మంది మున్సిపాలిటీ అధికారులు నియమించారు. ఈ కార్యక్రమంలో డీఈ పట్టాభీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్, అధికారులు పాల్గొన్నారు.

'చాకలి పోరుగర్జన'ను జయప్రదం చేయాలి



భువనగిరిటౌన్: ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న చాకలి పోరు గర్జనను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా రజక సంఘం డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి దానికి సబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తదితర డిమాండ్ సాధన కై ఈ సభ నిర్వహింస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రత్నపురం పద్మ, ముదిగొండ రాములు, నాయకులు నాగేశ్, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు'

భువనగిరిఅర్బన్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంత మంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని గ్రామసర్పంచ్ చిన్నం శ్రీనివాస్ తెలిపారు. గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన చందుపట్ల గ్రామస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని 8వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనిలో చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జమ్ముల హేమలత, మధుసూదన్‌రెడ్డి, కిష్టయ్య, బీరప్ప, సిద్దారెడ్డి, నాగభుషణం తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'పై అవగాహన

భువనగిరిటౌన్: స్వచ్ఛ సర్వేక్షణ్ 2018కు భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పాఠశాల యాజమాన్యాలు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ అవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ సక్రమంగా ఉంచి స్వచ్ఛత ర్యాంకింగ్ సాధించాలన్నారు. దుకాణాల యాజమాన్యాలు చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన దుకాణం నిర్వహకులతో స్వచ్ఛ సర్వేక్షణ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలోని 5వ వార్డులో పిట్టల సునిత ఆధ్వర్యంలో



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్, రషీద్, పిట్టల బాల్ రాజ్ పాల్గొన్నారు.

దళిత బహుజనులపై దాడులు అరికట్టాలి



మహారాష్ట్ర సీఎం ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: మహారాష్ట్ర, పుణేలో దళిత, బహుజనులు చేస్తున్న విజయోత్సవ ర్యాలీపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ జిల్లా చైర్మన్ ఎడమ బాలకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు దాడులు చేయడం ప్రజా స్వామ్య విలువలకు వ్యతిరేకమైన చర్య అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షుడు బీసుకుట్ల సత్యనారాయణ, కోట పెద్ద స్వామి, మహేందర్, శ్రీకాంత శరీఫ్, ముజీప్, స్వామి, నర్సింహ, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

'ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి'

భువనగిరిటౌన్: ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచే అంశాన్ని కౌన్సిల్ ఏజెండాలో చేర్చాలని కోరుతూ టీడీపీ పార్టీ ఆద్వర్యంలో గురువారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్‌గుప్తా మాట్లాడారు. మున్సిపాలిటీలో వివిధ విభాగంలో దాదాపు 176 మంది కార్మికులు ఔట్ సోర్సింగ్, పద్ధతిని గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ తాడూరి భిక్షపతి, పోల శ్రీనివాస్, ఆకుల వెంకటేశం, మాటూరి శ్రీనివాస్, జాకిర్, అంజనేయులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం



భువనగిరి: పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత నిధులతో ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో గల 2వవార్డులో వేయిస్తున్న బోరును గురువారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట చిరం జీవియాదవ్, నర్సింహ, కిరణ్‌కుమార్, అనిల్ కుమార్, సుధాకర్, సత్యం, సత్యనారాయణ, నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

భువనగిరిఅర్బన్ : మైనార్టీలను కేవలం కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటున్నారని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి మహమూద్ తెలిపారు. బీజేపీ పట్టణశాఖ చందా మహేందర్‌గుప్తా ఆధ్వర్యంలో గురువారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద కాంగ్రెస్‌పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నర్ల నర్సింగ్ రావు, జగన్‌మోహన్‌రెడ్డి, భిక్షపతి, శ్రీధర్, బలరాం, నర్సింగ్‌రావు, వేణు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

యాదాద్రిలో ఘనంగా నిత్యపూజలు



స్వామిఅమ్మవార్లకు హారతి ఇస్తున్న అర్చకుడు

యాదగిరికొండ(ఆలేరు): యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో గురువారం నిత్యపూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. అధ్యయనోత్సవాల సందర్భంగా ఆరు రోజులుగా నిలిపివేసిన నిత్యకల్యాణాలను తిరిగి పునఃప్రారంభించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను అలంకరించి బాలబోగం, ఆరాధన, సహస్రనామార్చన, నిత్య కల్యాణం, సుదర్శన హోమం వంటి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు, ఆలయ ప్రధానార్చకుడు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కాండూరి శ్రీనివాసాచార్యులు, అధికారులు రఘు, వెంకటేశ్వర్లు, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో అవకతవకలను సహించం

- ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సక్రునాయక్
- అర్వపల్లిలోని ఎస్సీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని వెల్లడి

అర్వపల్లి(తుంగతుర్తి):

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల విద్యాలయాల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి సక్రునాయక్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణిపై వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది, వర్కర్లతో మాట్లాడి విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ నివేదికను రాష్ట్ర అధికారులకు పంపనున్నట్లు చెప్పారు. వారంరోజుల్లో ప్రిన్సిపాల్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని



విచారణ చేపడుతున్న పర్యవేక్షణాధికారి సక్రునాయక్

తెలిపారు. స్థానికంగా మెనూచార్ట్ తయారు చేసి భోజనాలు పెట్టాలని సూచించారు. ఎంపీపీ దావుల మనీషా పాఠశాలలో జరగుతున్న అవకతవకలను ఆర్‌సీఓ, డీసీఓల దృష్టికి తీసుకెళ్లారు. మెనూ పాటించేలా చూడాలని, సిబ్బందిపై ప్రిన్సిపాల్ శమంతకమణి కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలికేలా చూడాలని కోరారు. అన్ని విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్‌సీఓ చెప్పారు. కార్యక్రమంలో డీసీఓ అరుణకుమారి, దావుల వీరప్రసాద్, సీఆర్‌ఓ రవి, ప్రత్యేక అధికారి శమంతకమణి పాల్గొన్నారు. పాఠశాలలో అవకతవకలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నేత మట్టిపల్లి వెంకట్, విద్యార్థి సంఘాల నాయకులు వీరేష్, సతీష్‌రెడ్డి ఆర్‌సీఓకు వినతిపత్రాలు అందజేశారు.

గిన్నిస్ రికార్డ్ డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్న కోదాడ విద్యార్థినులు

కోదాడఅర్బన్: తిరుపతికి చెందిన హిడెన్ ఐడల్ సంస్థ రైతుల శ్రమ, ధైన్యంపై ఇరు రాష్ట్రాల్లోని నృత్యకళాకారులతో గత నెల 31వ తేదీన తిరుపతిలోని జీవకోన విశ్వం పాఠశాలలో నృత్యప్రదర్శన నిర్వహించారు. భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాలతో పాటు మలేషియా, దుబాయ్, ఆస్ట్రేలియా, ఇంగ్లడ్, శ్రీలంక దేశాలలో ఈ ప్రదర్శనను ఏకకాలంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనను గిన్నిస్‌బుక్ నిర్వాహకులు తిలకించి గిన్నిస్ బుక్ రికార్డ్‌గా నమోదు చేశారు. ఈ ప్రదర్శనలో కోదాడ పట్టణానికి చెందిన రిషి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పుల్లెపు హంతూషినిదుర్గ, పెన్నిధినాయుడు, ప్రణవి, నవ్య, శార్వాణి, సుష్మ, దీప్తిలు పాల్గొన్నారు. విద్యార్థులకు టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి ముక్తేశ్వరరావు, ఎస్వీ యూనివర్సిటీ వీసీ దామోదరం సర్టిఫికెట్లు అందజేశారు.



సర్టిఫికెట్లతో విద్యార్థినులు

బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధులు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని బెంగళూరు మహాబోధి సొసైటీ బౌద్ధుల బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా శ్రీపర్వతారామంలోని మహాస్థూపం, జాతక కథల పార్కు, స్తూపాపార్కు, బుద్ధ జననం, నిర్యాణం తదితర విగ్రహాలను సందర్శించారు. అనంతరం లాంచీలో నాగార్జునకొండకు వెళ్లారు. మ్యూజియంలో గల బుద్ధధాతువు వద్ద ప్రార్థనలు చేశారు. అక్కడ గల చైత్యాలు, సింహళవిహారం తదితర ప్రాంతాలను సందర్శించారు. వీరిలో స్విట్జర్‌లాండ్‌కు చెందిన గ్యాబిస్కోయిజర్, రూఢిముల్లర్, మెక్తయిల్డ్‌జెకర్, మోనికతద్దె, అలెక్సఔఫ్‌ధర్‌మార్, కర్ట్ హార్‌క్యాంప్ వీరితో పాటు హైదరాబాద్‌కు చెందిన మహాబోధివిహార్ బౌద్ధులు ఆనంద్‌బంతే, బుద్ధపాల, బోధిపాల, సత్యపాల తదితరులు ఉన్నారు. వీరి వెంట మార్కెటింగ్ మేనేజర్ టి.ప్రవీణ్‌కుమార్, ఏఈఈ ఆంజనేయులు, డిజైన్ ఇన్‌చార్జ్ శ్యాంసుందర్, గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



మహాస్థూపం వద్ద బౌద్ధుల బృందం

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

చింతపల్లి(దేవరకొండ): తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లిలోని అలూకా జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రతి విద్యార్థి కడుపు నింపేందుకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, హన్మంతరావు, మండలి నర్సింహా రెడ్డి, గోనరెడ్డి, ప్రిన్సిపాల్ జానపాటి కృష్ణయ్య, కోఆప్షన్ సభ్యుడు రియాజ్ పాషా, అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్

ఎడమ కాల్వ నీటి సరఫరా పరిశీలన

నేరేడుచర్ల(హుజూర్‌నగర్) : నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో నీటి సరఫరాను గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ సభ్యులు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కమిటీ సభ్యులు పరిశీలించారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మేజర్ తూము, జాన్‌పహాడ్ మేజర్ కాల్వను సందర్శించారు. ఎడమ కాల్వ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీరు సరఫరా చేసే తెలంగాణ పరిధి వరకు సుమారు 180 కిలోమీటర్ల కాల్వను ప్రతి 20–30 కిలోమీటర్ల పరిధిలో అక్వాస్పిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫైలర్ (ఏడీసీపీ) సాధనంతో నీటి సరఫరాను కొలిచారు. ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ రాష్ట్రం గుండా అందించే నీటి సరఫరాలో ఎంత నష్టం వాటిల్లుతుందో అనే విషయంపై పరిశీలిస్తున్నట్లు బృందం కమిటీ సభ్యులు అనందకుమార్, రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, శ్రీనివాస్, పరమేష్‌లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా యాజమాన్య బోర్డుకు నీటి సరఫరాలో వచ్చే నష్టాల నివేదికలు ఇచ్చాయని, తదనుగుణంగా తాము పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ఇరు రాష్ట్రాల నివేదికలతో పోల్చిచూస్తామని చెప్పారు. ఈ పరిశీలన ద్వారా రెండు రాష్ట్రాల నీటి సరఫరాకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ బృందం వెంట ఎడమ కాల్వ మానిటరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ కేవీవీ నాగేశ్వరరావు, ఏఈ రఘు, జేఈ భిక్షం, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మయ్య, రాము తదితరులు ఉన్నారు.



కాల్వను పరిశీలిస్తున్న కృష్ణాబోర్డు మేనేజ్‌మెంట్ సభ్యులు

వృథాగా కృష్ణాజలాలు

- ఇష్టానుసారంగా రోడ్డు విస్తరణ పనులు
- పగులుతున్న కృష్ణాజలాల పైపులైన్లు

మోత్కూరు(తుంగతుర్తి):

మండలంలోని అనాజిపురం నుంచి మోత్కూరు వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టుల వద్ద పక్షంరోజుల క్రితం పైపులైన్ పగిలిపోయింది. దీంతో మండలంలోని 10 గ్రామాల్లో కృష్ణ జలాల నీటి సరఫరా నిలిచిపోయింది. ఎట్టకేలకు పగిలిన పైపులైన్లకు బుధవారం ప్యాచ్‌లు వేసి కృష్ణ జలాల శాఖ అధికారులు మరమ్మతులు చేయించారు. అనంతరం బుజిలాపురం వద్ద ఉన్న 15 లక్షల నీటి సామర్థ్యంగల అండర్‌గ్రౌండ్ సంపులోకి గురువారం నీటిని వదిలారు. కానీ అనాజిపురం పాల కేంద్రం, పత్తి మిల్లు ,డాంబర్‌ప్లాంట్, బుజిలాపురం 132 విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టుల వద్ద జేసీబీతో పనిచేస్తుండగా వాటర్ పైపులైన్‌కు తగిలి పైపులైన్ పగలింది. దీంతో మళ్లీ కృష్ణా జలాల పైపులైనుకు లీకేజీలు ఏర్పడ్డాయి. దీనికితోడు పత్తి మిల్లు వద్ద ఏకంగా పైపులైన్‌కే పెద్ద రంధ్రం పడి బోరుమోటారు పోస్తున్న విధంగా నీరు వృథాగా పోతుంది. రోడ్డు వర్కు చేసే కూలీలు ఇష్టానుసారంగా కల్వర్టుల వద్ద పనులు చేయడం, జేసీబీతో తవ్వకాలు జరపడంతో నీటి సరఫరా పైపులైన్ పగిలిపోతుందని కృష్ణజలాల లైన్ సూపర్‌వైజర్లు సంజీవరెడ్డి,రాజిరెడ్డి తెలుపుతున్నారు.


లీకవుతున్న నీరు


అనాజిపురం వద్ద మరమ్మతులు చేస్తున్న సిబ్బంది


పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న కృష్ణాజలాలు

నేటినుంచి సామాజిక తనిఖీలు


గుట్టలో మాట్లాడుతున్న వెంకన్న

యాదగిరిగుట్ట(ఆలేరు): ఉపాధిహామీ పనులపై శుక్రవారం నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ వెంకన్న తెలిపారు. యాదగిరిగుట్టలో గురువారం నిర్వహించిన 10వ విడత సామాజిక తనిఖీలు చేయడానికి గ్రామాల్లోకి వెళ్లే సభ్యులకు అవగాహన, సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పనులను గుర్తించి, ఎక్కువ మంది కూలీలకు పని దినాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లోకి ఎక్కువ నిధులు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. సామాజిక తనిఖీలు చేసే ఒక్కో టీం ప్రతి గ్రామంలో మూడ్రోజులు ఉంటారన్నారు. మొదటి రోజు గ్రామసభ, రెండో రోజు పనుల పరిశీలన, మూడో రోజు పరిశీలించిన అంశాలపై గ్రామసభలో చర్చ ఉంటుందని పేర్కొన్నారు. వీరికి ఉపాధి కూలీలు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డమీది స్వప్న, జెడ్పీటీసీ కర్రె కమలమ్మ, ఎంపీడీఓ మంగళంపల్లి సాంబశివరావు, ఈఓపీఆర్డీ నర్సయ్య, వైస్ ఎంపీపీ తోటకూరి నర్సయ్య, ఏపీఓ శ్రీనివాస్, పీపుల్స్ మానిటరింగ్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ విద్యాసంస్థలకు తలొగ్గిన కమిటీ'


మాట్లాడుతున్న రావి శివరామకృష్ణ

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ కార్పొరేట్ విద్యాసంస్థలకు తలొగ్గి రిపోర్టు వారికి అనుకూలంగా తయారు చేసిందని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నిర్మాణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగోలుగా ఉన్న ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం కమిటీని వేసిందని, కమిటీ సభ్యులు మాత్రం కార్పొరేట్ల ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు నివేదికలు తయారు చేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఏ మాత్రం చిత్తశుద్ధిలేదన్నారు. సమావేశంలో రాజారాం, కె.లింగయ్య, లింగయ్య, శేఖర్‌రెడ్డి, ఇమ్రాన్, శ్రీను, రమేష్, ఉదయ్, వెంకట్, చంద్రశేఖర్‌రెడ్డి, హరీష్, రాజు, హరీష్‌రెడ్డి, నరేష్, అరుణ్ పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి



భువనగిరిటౌన్: లైంగిక వేధింపులకు పాల్పడుతున్న గజల్ శ్రీనివాస్‌ను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రావు చౌరస్తా వద్ద గజల్ శ్రీనివాస్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వం మహిళల హక్కుల కోసం చట్టాలు చేసిన వాటిని అమలు పరచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కొండమడుగు నాగమణి, దండ స్వరూప, సిరిపంగి స్వప్న, దుంప మహేశ్వరి, లత, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వాలి


మర్రి ఆనందం

మోత్కూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయంలో మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూర్, గుండాల మండలాల పరిధిలోని సభ్యుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 నుంచి 70 సంవత్సరాల వయస్సుకు తగ్గించి 15 శాతం క్వాంటమ్ అందించాలని అన్నారు. బి.యాదగిరిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 70 సంవత్సరాలకు పైబడిన పింఛన్‌దారులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల మోత్కూరు యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం..

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ అధ్యక్షుడిగా మర్రి ఆనందం, కార్యదర్శిగా ఎలగందుల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా మలిపెద్ది సత్తిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మేడి రామనర్సయ్య, ప్రచార కార్యదర్శిగా సూరోజు భాస్కరాచారి, కార్యనిర్వహణ కార్యదర్శిగా మోత్కూరు బ్రహ్మచారిలతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టి.కిష్టయ్య వ్యవహరించగా వి.మల్లయ్య తదితరులు పరిశీలించారు.

దివ్యాంగులు మనోధైర్యంగా ఉండాలి


నివాళులర్పిస్తున్న అధికారులు

భువనగిరి : మనోధైర్యంతో దివ్యాంగులు ముందుకు వెళ్లాలని డీఆర్‌ఓ రావుల మహేందర్‌రెడ్డి అన్నారు. లూయిస్‌బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం అమలు చేసిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు లూయిస్‌బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా అధికారి పి.శారద, యువజన క్రీడల అధికారి వెంకటరంగయ్య, ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారి రామారావు, డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ లింగయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షుడు నర్సింహా పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిఅర్బన్ : సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక లాభం పొందవచ్చని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పరంపరాగత్ కృషి వికాస్ యోజనలో భాగంగా జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం వ్యవసాయం పంటలను పండించేందుకు పెండా, కషాయం వంటి సేంద్రియ ఎరువులు ఉపయోగించేవారని తెలిపారు. అప్పటి పద్ధతులు, పరిస్థితులు ఇపుడు లేవన్నారు. సేంద్రియ వ్యవసాయం చేయడంతో ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. సేంద్రియ వ్యవసాయంలో 23 రకాల పద్ధతులు ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పంతులునాయక్, వైస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హరినాథ్‌బాబు, ఏడీఏ దేవ్‌సింగ్, పోచంపల్లి ఎంపీపీ ఎస్. సరస్వతి, గ్రామసర్పంచ్ చింతల మంజులాఅంజనేయులు, ఎంపీటీసీ కె. నిర్మల, వెంకట్‌గౌడ్, సిలువేరు ఏసు, లక్ష్మారెడ్డి, కిష్టయ్య, మధు రమేష్‌లు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రామన్నపేట : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణను ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్నమాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గురువారం రామన్నపేట సుభాష్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను ఊరేగించి హనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను అణచి వేయడానికి కుట్రలు సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్‌తో మందక్రిష్ణ మాదిగ శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఆందోళనకు వివిధపార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ ఈర్లపల్లి మల్లయ్య,శివ, మారయ్య, నాగరాజు, సురేష్, కుమార్, శ్రీనివాస్, అనిల్, నవీన్, రాజేష్, భాను, రవితేజ, అజయ్, సంపత్, ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇరిగేషన్ అధికారులను అడ్డుకున్న రైతులు

బీబీనగర్: మండలంలోని మక్తా అనంతారం గ్రామ శివారులో బునాదిగాని కాల్వ వెడల్పు పనులను చేపట్టేందుకు గురువారం గ్రామానికి వచ్చిన ఇరిగేషన్ అధికారులను స్థానిక రైతులు అడ్డుకున్నారు. కాల్వ వెడల్పులో భాగంగా భూములు కోల్పోతున్న తమకు నష్టపరిహారం చెల్లించకుండానే ఎలా కాల్వ పనులు చేపడతారంటూ రైతులు అధికారులను నిలదీశారు.ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాకే కాల్వ పనులు మొదలు పెట్టాలని రైతులు వాగ్వాదం చేశారు. దీంతో కాల్వ పనులకు భూ సర్వే చేయడానికి వచ్చిన ఇరిగేషన్ ఈఈ నవీన్, ఇతర అధికారులు వెను తిరిగి వెళ్లారు.

భూకబ్జాలకు పాల్పడుతున్న ఎంపీపీ

- బాధిత రైతు రొండ్ల తిరుపతిరెడ్డి ఆరోపణ


పాస్‌బుక్ చూపిస్తున్న తిరుపతిరెడ్డి

రాజాపేట (ఆలేరు) : అధికార పార్టీ నేత, రాజాపేట ఎంపీపీ పులి సత్యనారాయణ భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని బాధిత రైతు దబగుంటపల్లి గ్రామానికి చెందిన రొండ్ల తిరుపతిరెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రొండ్ల తిరుపతిరెడ్డి మండలంలోని నెమిల రెవెన్యూ శివారులోని 139, 140, 141, 452, 453, 455గల సర్వేనంబర్లు గల 15 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన వేదాటి లక్ష్మీసోమమ్మ వద్ద నుంచి కొనుగోలు చేశానన్నారు. రిజిస్ట్రేషన్, పట్టా, పాస్‌బుక్‌లు, టైటిల్‌డీడ్, అమైన్‌మెంట్, ఇంజక్షన్ ఆడర్, 1బీ ఫారాలను పొందినట్లు వివరించారు, కాగా రాజాపేట మండల ఎంపీపీ పులి సత్యనారాయణ కొంత కాలంగా ఈ భూమి తనదేనని తనవద్ద డాక్యుమెంట్లు ఉన్నాయని, నాకు చెప్పకుండా నీవు ఎలా కొంటావని బెదిరింపులకు పాల్పాడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

ఎంపీపీ వివరణ

ఈ విషయమై ఎంపీపీ పులి సత్యనారాయణను వివరణ కోరగా ఈ భూమి ముందుగా కుటుంబ సభ్యులు తనకే రిజిస్ట్రేషన్ చేశారని అనంతరం తిరుపతిరెడ్డి ఎక్కువ డబ్బులకు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొన్నాడు.

ఉర్సు షురూ



- మొదటి రోజు గంధం ఊరేగింపు
- ముతవల్లీలకు గంధాన్ని అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, కంచర్ల తదితరులు

నల్లగొండ : గంధాన్ని మోసుకొస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నల్లగొండ కల్చరల్:

నల్లగొండలోని లతీపుల్లాషాఖాద్రీ ఉర్సు షురూ అయింది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం స్థానిక లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్ద గంధం ఊరేగింపును ఆహ్వానించిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఆర్డీఓ వెంకటాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీఆర్ ఎస్ నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మెట్ల వద్ద గంధాన్ని అందుకుని లతీఫ్‌సాహెబ్ ముతవలీలకు గంధాన్ని అందజేశారు. క్లాక్‌టవర్ సెంటర్ లో గల మదీనా మసీదులో పట్టణ ప్రముఖులు గంధం ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపు క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ రోడ్డు నుండి లతీప్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, మెరుగు గోపి, పిల్లి రామరాజు, జమాల్‌ఖాద్రీ, ఇంతియాజ్ అలీ, సమి, జియావుద్దీన్, హన్ను, సైదిరెడ్డి, బషారతుల్లాఖాద్రీ, అఫాన్‌అలీ, జమాల్‌ఖాద్రీ, లతీఫ్, ఇబ్రహీం, అల్లి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.





గంధాన్ని మోసుకొస్తున్న టీఆర్ఎస్ నాయకులు కంచర్ల, చాడ, ముస్లింల విన్యాసం



అలంకరణ వస్తువులను చూస్తూ..



ఆటబొమ్మలను చూస్తున్న పిల్లలు



పాదరక్షలు కొనుగోలు చేస్తున్న స్థానికులు



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న మహిళలు

నకిరేకల్ : నిర్మాణంలో నిమ్మ మార్కెట్, (ఇన్‌సెట్‌లో) పూర్తికావొస్తున్న దుకాణ సముదాయ పనులు



ఇక.. ని

త్వరలో రైతులకు అందుబాటులోకి నకిరేకల్ నిమ్మ మార్కెట్

- రెండు నెలల్లో పూర్తికానున్న మార్కెట్ భవన నిర్మాణ పనులు
- సాకారంకానున్న రైతుల చిరకాల కల
- తప్పనున్న దళారుల బెడద

నకిరేకల్:

ప్రభుత్వం నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. 2016 అక్టోబర్ 24న మార్కెట్ నిర్మాణ పనులకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం విధితమే. నకిరేకల్ శివారులోని చీమలగడ్డలో హైదరాబాద్ – విజయవాడ, నకిరేకల్– రేణికుంట జాతీయ రహదారులకు సమీపంలో మార్కెట్ నిర్మిస్తున్నారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం పూర్తి కాగా గోదాంకు సంబంధించి పిల్లర్లు, షాపుల పనులు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం రెండు పెద్ద గోదాములను నిర్మిస్తున్నారు. వీటితో రైతు విశ్రాంతి గృహం, 22 దుకాణాల పనులు కూ ప్రగతి దశలో ఉన్నాయి.

పనులపై ప్రత్యేక దృష్టి

నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల హైదరాబాద్‌లో మార్కె శాఖ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నతాధికారులతో నిర్వహించారు. గతేడాది నిమ్మ ధరలు పూర్తిగా ప రైతులు తీవ్రంగా నష్టపోయినందున మార్కెట్ ప్రా అయితే ధరల పరిస్థితి ఎలా ఉంటుందని సీఎం ఆ తీశారు. ఏది ఏమైనా ఇక్కడికి వచ్చే నిమ్మ రైతులక విషయంలో అన్యాయం జరగకుండా శాశ్వతంగా ధర కల్పించే విధంగా అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమ్మరస

ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తాం..



నకిరేకల్‌లో రూ.2.50కోట్లతో నిర్మిస్తున్న నిమ్మ మార్కెట్ నిర్మాణ పనులు ఈనెలాఖరుకు పూర్తి కానున్నాయి. శంకుస్థాపన చేసిన ఐదు మాసాల్లోనే పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఈ మార్కెట్ ప్రారంభమైతే నిమ్మ రైతులకు కొంత మేర ఊరట లభించనుంది. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపడుతున్నాం.

- వెంకన్న, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్

ఇచ్చిన హామీని నెరవేర్చా

ఎన్నికల హామీల్లో భాగంగా
నిమ్మ రైతులకు ఇచ్చిన హామీ
నకిరేకల్‌లోని చీమలగడ్డలో ని
వచ్చేనెలలో అందుబాటులోకి
ఇక నిమ్మరైతుల ఆశలు ఫలిం
నిమ్మ రైతుల కష్టాలను ఏనాడ

ఆధ్యాత్మికం

ముగ్గురు రాజుల పండుగకు

- నేటినుంచి కేతేపల్లి జపమాల చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు
- మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు

కేతేపల్లి(నకిరేకల్):

ముగ్గురు రాజుల పండగ(క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు) నిర్వహణకు కేతేపల్లి జపమాలమాత చర్చి ముస్తాబైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పండగ సందర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు, పూలమాలలు, కాగితాలతో చర్చిని అందంగా అలంకరించారు. చర్చి ఆవరణలో మేరిమాత గుహ, ఫౌంటేన్, పశువుల పాకలను అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే సంఘటనను తెలిపేదే క్రీస్తుసాక్షాత్కారం. క్రీస్తు సాక్షాత్కారానికి ప్రతీకగా 1956లో రాష్ట్రంలోనే మొదటగా కేతేపల్లిలో క్రీస్తు సాక్షాత్కార చర్చిని నిర్మించారు. నాటినుంచి ప్రతిఏటా జనవరి 5,6,7తేదీలలో కేతేపల్లి చర్చిలో ముగ్గురు రాజుల పండుగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.

- ఈ నెల 5న సాయంత్రం ఉత్సవాల ప్రారంభం, ముగ్గురు రాజుల నాటిక ప్రదర్శన, క్రీస్తుజన్మ వృత్తాంతాన్ని తెలిపే ప్రసంగాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమా
- 6వ తేదీన గురువులు పూజలు, క్రీస్తుకు కొ ర్పణ, జెం ప్రదర్శన.
- 7న శాంతి దీపారాధన మాలు నిర స్తారు. ఉత జిల్లాతో పొ పొరుగు జి వివిధ చర్చి మతకన్యల సంఖ్యలో



నిమ్మ రైతుల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూసిన నిమ్మ మార్కెట్ త్వరలో రైతులకు అందుబాటులోకి రానుంది. నిలకడ లేని ధరల నడుమ కొట్టుమిట్టాడిన రైతన్న ఇక.. నిమ్మలం కానుండు. దళారుల బెడద నుంచి ఉపశమనం లభించనుంది. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో నిర్మితమవుతున్న మార్కెట్ రాష్ట్రంలోనే ఏకైక నిమ్మ మార్కెట్‌గా పేరొందనుంది.

...మ్మలం!

తొక్కల ఉత్పత్తులకు ఉన్న అవకాశాల గుర్తించి అలాంటి పరిశ్రమలను స్థానికంగా ఏర్పాటు చేసి నిమ్మ రైతులకు ఎల్లప్పుడు మంచి ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి సీఎం సూచించినట్లు సమాచారం.

నిలకడ లేని ధరలు

నిమ్మధరలు నిలకడ లేకపోవడం, ఎప్పుడు పెరుగుతుందో.. తగ్గుతుందో.. తెలియని పరిస్థితి. బస్తా 150లోపు మించి ధర పలకడం లేదు. రైతులకు ధర గిట్టుబాటు గాక నష్టాల కడలిలో మగ్గుతున్నారు. కొందరు రైతులు నిమ్మకాయలను కాల్వల్లో పారబోస్తున్నారు. మరికొందరు రైతులు చెట్లమీద కాయలు తెంపకుండా వదిలేస్తున్నారు. కావున నిమ్మ మార్కెట్ పూర్తయితేనే తమ బాధలు తీరనున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

నిమ్మ రైతులకు ఉపయోగం

నిమ్మకు రాష్ట్రంలోనే ఎక్కడ మార్కెట్ వసతి లేదు. ఎగుమతులన్నీ ప్రైవేటు వ్యక్తులే నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ ఆజమాయిషీ ఏమీ ఉండదు. బయట ధరలు ఇక్కడి రైతులకు తెలియనివ్వరు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఏ రోజు ధర ఆరోజే నిర్ణయిస్తారు. కోట్ల రూపాయల వ్యాపారం అంతా తెల్లకాగితాలపైనే జరుగుతుంది. నిమ్మ వ్యాపారంలో నూటికి 14శాతం రైతుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కొందరు దళారీలు రైతుల నుంచి సరుకులు కొనుగోళ్లు చేసి డబ్బులు చెల్లించకుండా ఉడాయించిన సంఘటనలు కూడా ఉన్నాయి. గతంలో నకిరేకల్ ప్రాంత రైతులు రూ.70లక్షలు కూడా నష్టపోయి పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టారు.

మార్కెట్‌తోనే కష్టాలు దూరం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40వేల ఎకరాల్లో నిమ్మ తోటలు సాగవుతున్నాయి. ఏటా రూ.300 కోట్లపైగా వ్యాపారం జరుగుతుంది. ఏటా 2.50 లక్షల టన్నులకు పైగా నిమ్మ దిగుబడులు వస్తున్నాయి. నిమ్మ తోటలు గణనీయంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నిండా మునుగుతున్నారు. నకిరేకల్ నిమ్మ మార్కెట్ పూర్తయితే రైతుల కష్టాలు ఇక దూరం కానున్నాయి.



...చనున్నాయి. గత పాలకులు ...ప పట్టించుకోలేదు.

- వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

ఫ్యామిలీ.. సర్కస్!

- పొట్టకూటికి ఊరూరా తిరిగి విన్యాసాలు చేస్తున్న కుటుంబం
- దాతలు ఇచ్చే డబ్బులే వారి జీవనాధారం
- కళాకారులను ఆదుకోవాలని వినతి



మూడు బిందెలు మోస్తూ సైకిల్ తొక్కుతూ..

బతుకు చిత్రం

నడిగూడెం(కోదాడ): వీధినాటకాలు అంతరించిపోతుండడంతో సర్కస్‌నే జీవనాధారంగా ఎంచుకుంది ఆ కుటుంబం. నాడు తమ తాతాముత్తాలు నేర్పిన పలు విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది. ఒకచోట కాదు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఈ సర్కస్ విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది.

పొట్టతిప్పలకు..

అనంతపురం జిల్లా కదిరి మండలం ఎదురుదొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సింది కుల్లాయప్పది. తమ వంశస్తులు నేర్పిన సర్కస్‌లో పలు రకాల విన్యాసాలను నేర్చుకుని ఊరూరా తిరుగుతూ, కుటుంబ సభ్యులు ప్రదర్శనలు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ విన్యాసాలను తిలకించిన ప్రజలు ఇచ్చే కాస్తోకూస్తో ఆర్థికసాయంతో ఆ కుటుంబం పూట గడుస్తుంది.

విన్యాసాలు ఇవే..

నీటితో ఉన్న మూడు బిందెలతో సైకిల్ నడపడం, ముగ్గురిని సైకిల్ ఎక్కించుకుని తొక్కడం, అగ్ని సర్కస్, 100 కిలోల బండను ఎదురొమ్ముపై పగలగొట్టడం, 5 బైక్‌లతో జంపింగ్ చేయించడం, ఎడ్ల బండిని మీదనుంచి పోనివ్వడం, ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవ సమాధి తదితర విన్యాసాలు చేస్తున్నారు.



ఎడ్లబండితో చేస్తున్న విన్యాసం



మహిళ పైనుంచి బైక్‌ను పోనిస్తూ..

30 ఏళ్లుగా చేస్తున్నాం



నా చిన్నతనాన మా తాతలు తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, హరికథలు చెప్పేవారు. వారి తరం తర్వాత వాటికి ఆదరణ కరువవడంతో సర్కస్ నేర్చుకుని 30ఏళ్లుగా ప్రదర్శనలు ఇస్తూ జీవనం కొనసాగిస్తున్నాం.

- సింది కుల్లాయప్ప

కళాకారులను ఆదుకోవాలి



ప్రస్తుతం సర్కస్‌లు కూడా అంతరించిపోతున్నాయి. పొట్ట నింపుకోవడానికి ప్రమాదకరమైన విన్యాసాలు ప్రదర్శిస్తున్నాం. మా లాంటి కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. సర్కస్‌ను భావితరాల వారికీ నేర్పుతాం.

- సాయికృష్ణ

విన్యాసాలు అలవాటయ్యాయి



చిన్ననాటి నుంచి విన్యాసాలు చేయడం అలవాటైంది. ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవసమాధిగా ఉండడం చాలా శ్రమతో కూడినది. ఇవన్నీ పొట్ట తిప్పల కోసం చేసుకుంటున్నాం.

-గంగోత్రి

...ముస్తాబు

...లు నిర్వహిస్తారు. ...జిల్లా బిషప్ సందేశం, మత..., మతకన్యల ప్రత్యేక ...సాయంత్రం ...వ్వొత్తుల సమ...డా ...ప్రదర్శన, ...కార్యక్ర...ర్వహి...త్సవాల్లో ...టు ...జిల్లాల్లోని ...ల ఫాదర్లు, ...లు, అధిక...హాజరవుతారు.



చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననపాక



అందంగా అలంకరించిన చర్చి లోపలిభాగం



విద్యుత్ వెలుగుల్లో కేతేపల్లి జపమాల చర్చి

మృతి చెందిన 14మంది పిల్లల వివరాలు...శిశుగృహలో చేరేనాటికి వారి బరువు

పేరు	శ్రీజ
పుట్టిన తేది	24.07.2017
శిశుగృహలో చేర్పించింది	16.08.2017
శిశుగృహలో చేరేనాటికి బరువు	2.9 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.580 కేజీలు
వ్యత్యాసం	0.32 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	26.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.700 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	1.09.2017
బరువు	2.550 కేజీలు
వ్యత్యాసం	0.15 గ్రాములు
డిశ్చార్జి చేసింది	4.09.2017
అప్పటికి బరువు	2.900 కేజీలు
నీలోఫర్‌లో చేర్పించింది	15.10.2017
మరణించింది	21.10.2017

పేరు	మైత్రి
పుట్టిన తేది	18.08.2017
శిశుగృహలో చేర్పించింది	21.08.2017
బరువు	2.3 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.965 కేజీలు
వ్యత్యాసం	0.335 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	26.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.200 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	11.09.2017 అదే రోజు డిశ్చార్జి.

ఈ పాప ఆరోగ్య విషయంలో ముగ్గురు వైద్యులను మార్చారు. సెప్టెంబర్ 11న ఒకరు, 17 న రెండో వైద్యుడు, అక్టోబర్ 3న మూడో వైద్యుడి వద్దకు వెళ్లారు. మూడో వైద్యుడి సలహా మేరకు అక్టోబర్ 3న నీలోఫర్‌కు తరలించారు. చివరకు అక్టోబర్ 15న మరణించింది.

పేరు	పృథ్విక
పుట్టిన తేది	09.07.2017
శిశుగృహలో చేర్పించింది	11.07.2017
శిశుగృహలో చేరేనాటికి బరువు	1.9 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	09.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.720 కేజీలు
వ్యత్యాసం	0.18 గ్రాములు
నీలోఫర్‌కు తరలించింది	9.09.2017
మరణించింది	10.09.2017

పేరు	శ్రేష్ఠ
పుట్టిన తేది	29.07.2017
శిశుగృహలో చేర్పించింది	29.07.2017
బరువు	2.7 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	09.10.2017
నీలోఫర్‌కు తరలించింది	10.10.2017
మరణించింది	17.10.2017

పేరు	ఊహా
పుట్టిన తేది	05.10.2017
శిశుగృహలో చేర్పించింది	7.10.2017
బరువు	2.7 కేజీలు
ఆసుపత్రిలో చేర్పించింది	12.10.2017, అవుట్ పేషెంట్‌గా చేర్పించారు.
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	13.10.2017 అవుట్ పేషెంట్‌గానే
నీలోఫర్‌కు తరలించింది	14.10.2017
మరణించింది	14.10.2017

పేరు	కుమారి
పుట్టిన తేది	11.08.2017
శిశుగృహలో చేర్పించింది	11.08.2017
బరువు	2.4 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	25.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.40 కేజీలు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	28.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.145 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	05.09.2017
బరువు	1.910 కేజీలు
వ్యత్యాసం	0.235 కేజీలు
డిశ్చార్జి చేసేనాటికి బరువు	2.135 కేజీలు (బరువు 225 గ్రాములు పెరిగింది)

ఆ తర్వాత మళ్లీ సెప్టెంబర్ 8 నుంచి 18 వరకు నీలోఫర్‌లో వైద్యం అందించి డిశ్చార్జి చేశారు. కాని ఆరోగ్యం కుదటపడకపోవడంతో తిరిగి 28న మరోసారి ఆస్పత్రికి తరలించారు. అప్పటికి బరువు 1.965 కేజీలకు పడిపోయింది. వైద్య చికిత్సల అనంతరం మళ్లీ బరువు 0.135 గ్రాములు పెరిగింది. కానీ చిన్నారికి సోకిన జబ్బులు తిరగబడటంతో అక్టోబర్ 11న నీలోఫర్‌కు తీసుకెళ్లారు. నవంబర్ 4న మరణించింది.

పేరు	కారుణ్య
పుట్టిన తేది	21.08.2017
శిశుగృహలో చేర్పించింది	29.08.2017
బరువు	2.14 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	10.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.140 కేజీలు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	14.09.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.395 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	10.10.2017
నీలోఫర్‌కు తరలించింది	10.10.2017
మరణించింది	31.10.2017

పేరు	సిరి
పుట్టిన తేది	05.09.2017
శిశుగృహలో చేర్పించింది	12.09.2017
బరువు	2.5 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.09.2017
నీలోఫర్‌కు తరలించింది	24.09.2017

24 నుంచి 28 వరకు నీలోఫర్‌లోనే వైద్యం అందించి డిశ్చార్జి చేశారు. 29న నల్లగొండ ఆస్పత్రిలో వైద్యం చేశారు. కానీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మళ్లీ 29న నీలోఫర్‌కు తరలించారు. అక్కడే అక్టోబర్ 4 వరకు వైద్య చికిత్సలు చేసి ఆ తర్వాత డిశ్చార్జి చేశారు. అక్టోబర్ 14న చివరిసారిగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేశారు. అదేరోజున చనిపోయింది.

SAKSHI EXCLUSIVE సాక్షి

మృత్యు'గృహ'

శిశుగృహ చిన్నారుల బరువుపై అధికారుల మాయమాటలు



చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు(ఫైల్)

- పౌష్టికాహార లోపంతో బరువు కోల్పోయిన చిన్నారులు
- టెట్రాపాలు వికటించడంతో మరింత క్షీణించిన ఆరోగ్యం
- ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడి మృత్యు ఒడికి చేరిన చిన్నారులు

అనాథ శిశువులను అక్కున చేర్చుకునే శిశుగృహ.. ఇప్పుడు పాపాల పుట్టగా మారింది. ఇక్కడ చేరినప్పుడు పిల్లలు బాగానే బరువు ఉన్నప్పటికీ..అధికారుల అనాలోచిత నిర్ణయాలు, పౌష్టికాహార లోపంతో మృత్యుకుహరంలో చిక్కుకుంటున్నారు. ఇన్నిరోజులు శిశుగృహ నిర్వాహకులు పిల్లలు తక్కువ బరువుతోనే చేరుతున్నారని, ఆ తర్వాత అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పుకొచ్చారు. తాము మెరుగైన వైద్యం అందించినా కోలుకోలేక చనిపోతున్నారన్న ప్రచారం చేశారు. కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటివరకు చనిపోయిన 14 మంది పిల్లలు శిశుగృహలో చేరినప్పుడు మంచి బరువు ఉన్నట్లు నిర్వాహకులు రికార్డుల్లో నమోదు చేసిన వివరాలే స్పష్టం చేస్తున్నాయి. నవంబర్ 30న స్నేహలత, డిసెంబర్ 28న, సోనాక్షి, డిసెంబర్ 30న లతిక అనే చిన్నారులు మృతిచెందారు.

– నల్లగొండ

పేరు	అలేఖ్య
పుట్టిన తేది	28.09.2017
శిశుగృహలో చేర్పించింది	05.10.2017
బరువు	3.1 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	13.10.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.155 కేజీ
వ్యత్యాసం	0.945 గ్రాములు
నీలోఫర్‌కు తరలించింది	14.10.2017
మరణించింది	05.11.2017

పేరు	శ్రీలేఖ
పుట్టిన తేది	18.08.2017
శిశుగృహలో చేర్పించింది	21.08.2017
బరువు	2.3 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	01.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.955 కేజీలు
వ్యత్యాసం	0.345 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	3.09.2017
డిశ్చార్జి చేసేనాటికి బరువు	2.075 కేజీలు (795 గ్రాముల బరువు పెరిగింది)

కానీ ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో సెప్టెంబర్ 6న ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు 8న నీలోఫర్‌కు తరలించారు. 16న మరణించింది.

పేరు	తమన్నా
పుట్టిన తేది	20.08.2017
శిశుగృహలో చేర్పించింది	11.09.2017
బరువు	2.0 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	23.09.2017
డిశ్చార్జి చేసింది	23.09.2017
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	19.10.2017

నల్లగొండ వైద్యుల సూచన మేరకు అక్టోబర్ 21 న నీలోఫర్‌కు తరలించారు. అక్కడే 24వ తేదీ వరకు వైద్యం అందిచారు. అదే రోజున మృతిచెందింది.


శిశుగృహలో మౌలిక వసతులు కల్పించాలి

శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర



శిశుగృహలో వసతులను అడిగి తెలుసుకుంటున్న డైరెక్టర్

నల్లగొండ : శిశుగృహలో మౌలిక వసతులు కల్పించాలని శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర అన్నారు. గురువారం పట్టణంలోని శిశుగృహను సందర్శించి శిశువుల ఆరోగ్యంపై నర్సులను, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. వసతులపై వాకబు చేశారు. ఒక్కొక్క శిశువును శిశుగృహలో చేర్పించి ఎన్ని రోజులయ్యింది.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. పిల్లలకు వచ్చే వ్యాధుల గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే వారి తల్లిదండ్రుల ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని సూచించారు. శిశుగృహకు శిశువులను తీసుకునే వారు కనీసం ఒక నెల తల్లి పాలు ఇచ్చిన తరువాత మాత్రమే తీసుకోవాలని ఆమె సూచించారు. తల్లిపాల ద్వారా పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శిశుగృహలో కల్పించిన వసతులు, తీసుకున్న చర్యల గురించి డైరెక్టర్‌కు వివరించారు. శిశుగృహలో ప్రతిరోజు డాక్టర్లు విధిగా శిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం డైరెక్టర్ విజయేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సౌకర్యాలను, రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం బజార్‌లో గల వన్‌స్టాప్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ కోఆర్డినేటర్ మాలే శరణ్యారెడ్డి, శిశు సంక్షేమశాఖ ఆర్‌జేడీ లలితాకుమారి, డీడీ ఆస్రిత, ఐసీడీఎస్ పీడీ పుష్పలత, పిల్లల వైద్యులు శ్రీకాంత్, నలగొండ సీడీపీఓ కృష్ణవేణి తదితరులున్నారు.





"అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు."

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా..
సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.


విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



సంక్షిప్తంగా..

● ఎంపీపీ వెంకటేశ్ యాదవ్‌కు పరామర్శ

భువనగిరిఅర్బన్: మండలంలోని పగిడిపల్లిలోని ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్ నివాసంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. గురువారం మాజీ ఎమ్మెల్యే ఉమామాదవరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఎంపీపీని పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్,బాల్‌రెడ్డి, జంగయ్య, సత్యనారాయణ, పోశెట్టి, కృష్ణ, రత్నపురం పద్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

● ఎంపీడీఓకు శుభాకాంక్షలు

బీబీనగర్: బీబీనగర్ మండల నూతన ఏంపీడీఓగా విధుల్లో చేరిన శివానిని గురువారం స్థానిక నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బెజ్జం శ్రీనివాస్, సతీష్‌గౌడ్, మంగ అశోక్, రవికుమార్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

భువనగిరి: భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భువనగిరికి చెందిన తెలంగాణ జాగృతి నాయకులు కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తంగళ్లపల్లి శ్రీకాంత్, గుజ్జ పవన్, హరికృష్ణ, ఆనంద్‌లు ఉన్నారు.

బీబీనగర్: మండలంలోని రామునిగుండ్లతండాకు చెందిని టీఆర్ఎస్ గిరిజన నాయకులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గిరిజన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగ్యానాయక్, బానోతు భిక్షపతి, ఉమ్లనాయక్, బాలజీ, రాములు, తలసిరాం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

● 'స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వ్యక్తిగత ప్రచారం'

భువనగిరిటౌన్: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల విమర్శించారు. గురువారం పట్టణంలోని వ్యాపారులకు అందజేసిన చెత్త బుట్టలపై ఎమ్మెల్యే పేరు ఉండడాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడారు. ఓట్ల రాజకీయం కోసం చెత్త బుట్టలపై పేరును పెట్టుకుని ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. ఆమె వెంట బర్రె నరేశ్, గ్యాస్ చిన్నా, శ్రీనివాస్, సుదర్శన్, చందులు ఉన్నారు.

● మంచి నీటి ఎద్దడిపై దృష్టి సారించాలి

భువనగిరిటౌన్: పట్టణంలోని జలీల్ పురాలో నాలుగు రోజుల నుంచి మంచి నీరు రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహాంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని జలీల్‌పురాలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎండి సలావుద్దీన్, ఎండి తౌసిప్, అమానత్, ప్రదీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీనగర్: టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏంపీడీఓ కార్యాలయం వద్ద నూతన సంవత్సర టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏంపీడీఓ శివాని, టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రంగయ్య, వీరబ్రహ్మం, రామరాజు, రామకృష్ణారెడ్డి, వీరబద్రం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



చెక్కుఅందజేస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 65 మందికి రూ. కోటి 5 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. విదేశాలకు చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు రూ. 20 లక్షల బ్యాంక్ రుణ సదుపాయం ఉందన్నారు. అనంతరం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. నాగారంలో ఎస్సీ కార్పొరేషన్ రుణం ద్వారా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ దుకాణంను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కృష్ణమూర్తి, ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జెడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ పబ్బు ఉపేందర్, వైస్ ఎంపీపీ కుంభం వెంకట్‌పాపిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, మత్స్యగిరిగుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగధారి రాములు, సింగిల్‌విండో చైర్మన్లు సురకంటి వెంకట్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ పనుమటి మమత, ఎంపీడీఓ విజయానాయక్, పీఆర్ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఈఓపీఆర్డీ పద్మావతి, బద్ధం భాస్కర్‌రెడ్డి, అయిటిపాముల ప్రభాకర్, సత్యనారాయణ, బొల్లు కృష్ణ, కాసుల కృష్ణ, ప్రముఖ వ్యాపారి గుండు భిక్షం పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం టీమాస్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

భూదాన్‌పోచంపల్లి: అధికార టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా టీమాస్ ఆవిర్భవించిందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని కనుముకుల గ్రామంలో టీమాస్ ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం వెంకటేశం, నెల్లికంటి జంగయ్య, లక్ష్మయ్య, రంగయ్య, వెంకటేశ్, మల్లేశ్, నిర్మల పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి: పట్టణంలోని బాలుర వసతి గృహంలో గురువారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు ప్రసన్నకృష్ణ, శృతి 60మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జయశ్రీ, కార్యదర్శి లావణ్య, బండారు జయశ్రీ, డాక్టర్ అనసూర్య, సుమిత్ర, హాస్టల్ ఇన్‌చార్జ్ ఇమాన్యుల్‌లు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

భువనగిరిఅర్బన్: భువనగిరిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గురువారం 108లో మహిళ ప్రసవించింది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌కు చెందిన కమల గర్భంతో ఉంది. ఆమెకు నొప్పులు వస్తుండటంతో 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది వెంటనే కమల ఇంటికి చేరుకున్నారు. నొప్పులు ఎక్కువ కావడంతో ఇంట్లోనే సాధారణ ప్రసవం చేశారు. కమలకు పాప పుట్టింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది ఈఎంటీ విశ్వం, పైలెట్ మల్లారెడ్డి తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

భువనగిరి: భువనగిరి పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె వెంకటేశం, అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం, శ్యామ్‌ఘతాణి, జెల్ల వెంకటరమణ, మందడి జితేందర్‌రెడ్డి, దిడ్డికాడి సత్యం, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఎన్ఎస్‌యూఐ



సభ్యత్వ నమోదు పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వలిగొండ: విద్యార్థులకు అండగా ఎన్ఎస్‌యూఐ ఉంటుందని ఆ సంఘం జాతీయ కార్యదర్శులు నాగ మధుయాదవ్, నరేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ నాయకత్వంలో ఎన్ఎస్‌యూఐ కమిటీ ఎన్నిక ఎన్నికల ద్వారా ఎన్నుకోబడుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎన్ఎస్‌యూఐ ఎండగడుతుందన్నారు. నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ఈ నెల 28 వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం 10 రోజుల్లో సభ్యత్వాలపై పరిశీలన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, నాయకులు ఎడమ పవన్, కాసుల వెంకన్న, ఫీట్ల ప్రవీణ్, బత్తిని అరుణ్, వరుణ్, నరేందర్‌రెడ్డి, చినపాక నరేందర్, మల్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

'మంద కృష్ణమాదిగ'ను విడుదలచేయాలి

భువనగిరిటౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంవైఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రస్వామి, దేవేందర్, శివశంకర్, దేవేందర్, మధు, మహేష్, దిలీప్, సాయినాథ్ పాల్గొన్నారు.

వలిగొండ : ఎస్సీ రిజర్వేషన్ల అమలుకు అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకు వెళ్లాలని ఎమ్మార్పెస్ మండల ఇన్‌చార్జ్, మండల కన్వీనర్‌లు దుబ్బ దానయ్య, కందుల అంజయ్యలు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద గురువారం రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంల్లో పరశురాం, పాండు, రామచంద్రం, భిక్షపతి, నర్సింహ, ఎట్టయ్య,మల్లేశం పాల్గొన్నారు.

Zone Guide

7న టీఆర్ఎస్ మండల పార్టీ సమావేశం

భూదాన్‌పోచంపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఈ నెల 7న టీఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బందెల ఆనంద్, ప్రధానకార్యదర్శులు తంతరపల్లి వెంకటేశ్, చినుకని శంకర్, కోశాధికారి ఏనుగు దర్శన్‌రెడ్డి, మెర్గు జెన్నయ్య, ఏనుగు కిషన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ అసోసియేషన్ సమావేశం గురువారం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియోషన్ పట్టణ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారునిగా ధాత్రక్ చిత్తరంజన్, గౌరవ అధ్యక్షుడిగా తాడెం యాదగిరి, కారుపోతుల కొండయ్య, ఎంగి సత్యం, అధ్యక్షుడిగా ఇట్టబోయిన శివశంకర్, ఉపాధ్యక్షుడిగా ఈసం లక్ష్మీనారాయణ, డాకూరి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు బాలరాజు, సహాయ కార్యదర్శులుగా నరాల రమేష్, ఎండి అజమ్, కోశాధికారిగా మర్యాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చింతకింద శంకర్, లకావత్ దేశ్యానాయక్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ధ్రాత్ విజయోందర్, చుక్కల బాలరాజు, బిచ్చాల నందు, దాసరి సత్యనారాయణ, నీలం దామోదర్‌లు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ: ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు గంగారం రమేష్ పిలుపునిచ్చారు. దానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండలకేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బట్టు సాయి, ౹ర మహేష్, పోలేపాక సత్యం, మోహన్, కలిమెర నరేష్, హరికృష్ణ, బట్టు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న స్కీంవర్కర్ల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి దాసరి పాండు తెలిపారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న జరుగు దేశవ్యాపిత సమ్మెలో జిల్లాలోని స్కీం వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు మాయ కృష్ణ, దండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను కలిసిన అశోక్

భువనగిరిఅర్బన్ : హైదరాబాద్‌లోని చెంచల్‌గూడ జైలులో ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను గురువారం బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ కలిశారు. ఈ సందర్భంగా వేముల అశోక్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం బేషరతుగా కృష్ణమాదిగను విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జాజుల గౌరి పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio m_1: m_2 are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points A(x_1, y_1) and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices A(x_1, y_1), B(x_2, y_2) and C(x_3, y_3) are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices A(x_1, y_1), B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = m_1: m_2
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB\Rightarrow\frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$
$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$ underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle
$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$
$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్

స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్ఠవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫోర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలిపితే రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

యాదాద్రి భువనగిరి | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

‘అంగన్‌వాడీ’లు మరింత పరిపుష్టి

- కేంద్రాలకు పెరిగిన నిధులు
- లోపాలను గుర్తిస్తున్న సిబ్బంది
- పటిష్టమైన పోషకాహారం అందించేందుకు కృషి

ఆలేరు :

మాతా, శిశువులకు పౌష్టికాహారమందించి, అంగన్‌వాడీలను మరింత బలోపేతం చేసేందుకు గాను ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది. పౌష్టికాహార లోపంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో సరైన శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తుందని, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదని, రక్తహీనతతో అనారోగ్యానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు గాను పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచింది. తద్వారా పోషకాహార లోపంతో ఇబ్బందులు పడుతున్న వారికి సరైన పోషకాహారం అందనుంది. పోషకాహారం లోపాన్ని గుర్తించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయా కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికల భుజం చుట్టుకొలత ఆధారంగా వివరాలు నమోదు చేసుకొని పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. ఇందుకు గాను వీరికి శిక్షణ కూడా ఇచ్చారు.


అంగన్‌వాడీ కేంద్రంకు వచ్చిన చిన్నారులు

పెరిగిన కేటాయింపులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నెలల నుంచి 6 సంవత్సరాలలోపు చిన్నారులు ఒక్కొక్కరికి రూ.6 ఖర్చు చేస్తుండగా ప్రస్తుతం దానిని రూ.8కి పెంచారు. పోషకాహారం లోపంతో బాధపడే వారికి రూ.9 ఇస్తుండగా దాన్ని రూ.12కు, గర్భిణులు, బాలింతలకు రూ.7 నుంచి రూ.9.50లకు పెంచారు. దీంతో పోషకాహారం లోపంతో బాధపడుతున్న వారికి పౌష్టికాహారం అందించే అవకాశముంది. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ఇటీవలనే సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

ఉమ్మడి జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు 18, కేంద్రాలు 4402, గర్భిణులు 29,905 మంది, బాలింతలు 40,020 మంది, కిషోర బాలికలు 2,02,021 మంది, 3–6 సంవత్సరాలలోపు పిల్లలు 70,516 మంది ఉన్నారు.

లోపం ఉన్న వారిని గుర్తిస్తున్నాం



పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని కొలతల ఆధారంగా గుర్తిస్తున్నాం. 6 నెలల నుంచి 50 నెలలలోపు పిల్లల ఆరోగ్య స్థాయిలను టేపు ద్వారా కొలిచి తెలుసుకుంటున్నాం. అలాగే తల్లులు, గర్భిణులు, కిషోర బాలికల్లో కూడా కొలతల ద్వారా పోషకాహార లోపాన్ని గుర్తించి నమోదు చేస్తున్నాం. నిధులు పెంచడాన్ని స్వాగతిస్తున్నాం. మరింత మెరుగ్గా పౌష్టికాహారం అందిస్తాం.

– అనురాధ, అంగన్‌వాడీ టీచర్, ఆలేరు

బలవర్ధకమైన ఆహారం అందుతుంది



అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు పెంచడం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందనుంది. కానీ ఇంకా ఉత్తర్వులు రాలేదు. అధికారులు నిధులు పెంచామని ఇటీవల సమావేశంలో తెలియజేశారు. నిధులు పెంచడం ద్వారా అన్ని రకాల కాయకూరలు, పప్పులతో వడ్డించే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

– శారద, డీడబ్ల్యూఓ, యాదాద్రి భువనగిరి జిల్లా

గడువులోగా పన్నులు వసూలు చేస్తే సన్మానం

- జిల్లా పంచాయతీ అధికారి భిక్షం

చౌటుప్పల్ : గడువులోపు ఇంటి పన్నులు వసూలు చేస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తామని జిల్లా పంచాయతీ అధికారి భిక్షం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీయో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శులు పూర్తిగా పన్నుల వసూళ్లపై దృష్టిసారించాలని కోరారు. దీనికితోడు ప్రభుత్వ పథకాలను, ఇతర లక్ష్యాలను సైతం సకాలంలో చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ నర్సిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజేష్, మోహన్, అంజిరెడ్డి, అంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

చౌటుప్పల్ (మునుగోడు) : ఈనెల 15లోపు మండలంలోని కొయ్యలగూడెం, దేవలమ్మనాగారం గ్రామాల్లో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆలె ప్రియాంక అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఆ రెండు గ్రామాలను ఆమె దత్తత తీసుకున్నందున గురువారం మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. బహిరంగ ప్రాంతాల్లో మల, మూత్ర విసర్జన చేసి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసుకోవద్దని కోరారు. ఎట్టి పరిస్థితిలో గడువులోపు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిందేనన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన చొరవ తీసుకోవాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్‌లు కృష్ణ, మహేందర్, నర్సింహ, జంగమ్మ, డి.కృష్ణ, నాగేష్ తదితరులు ఉన్నారు.

అనుమతులు లేని వెంచర్లపై చర్యలు తప్పవు

- హెచ్‌ఎండీఏ చీఫ్ ప్లానింగ్ అధికారి కె.గంగాధర్


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చౌటుప్పల్ : అనుమతులు లేని వెంచర్లు, నిర్మాణాలపై చర్యలు తప్పవని హెచ్‌ఎండీఏ చీఫ్ ప్లానింగ్ అధికారి కె.గంగాధర్ హెచ్చరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి అక్రమ వెంచర్లు, నిర్మాణాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, వ్యాపారులు ఎక్కడా నిబంధనలు పాటించడంలేదని తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 165 అక్రమ వెంచర్లు, 65 అనుమతులు లేని నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. సంబంధిత వెంచర్లు, నిర్మాణాలకు చెందిన యజమానులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. ఏడు రోజుల్లో సమాధానం రావాలని, లేకుంటే వాటిని కూల్చివేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దని కోరారు. ఆయన వెంట డీఎస్‌పీ రశీద్, ప్లానింగ్ అధికారి అశ్వినియాదవ్, జూనియర్ ప్లానింగ్ అధికారి మజీద్, స్థానిక ఈఓపీఆర్‌డీ నర్సిరెడ్డి ఉన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల మైదానం పరిశీలన


మైదానాన్ని పరిశీలిస్తున్న అమరేందర్

భువనగిరి : ఈనెల 5న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీల వేదికను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు సుర్వి శ్రీనివాస్, నక్కల చిరంజీవియాదవ్, అనిల్‌కుమార్, నర్సింగరావు, హిరేకార్ రమేశ్ ఉన్నారు.


ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ అనితారామచంద్రన్


కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

సాక్షి, యాదాద్రి : మహిళల ఆరోగ్య సమస్యలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. గురువారం స్థానిక డాల్ఫిన్ హోటల్‌లో వైద్యారోగ్యశాఖ, లైఫ్ హెల్త్ రీ ఇన్ఫోర్స్‌మెంట్ గ్రూపు సమిష్టి భాగస్వామ్యంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లకు, ఇతర వైద్య సిబ్బందికి గర్భ సంచిని కాపాడుదాం–సమాజాన్ని బలపరుద్దాం అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గర్భసంచిని అవసరం లేకున్నా తొలగించడం వల్ల మహిళలు అనేక రకాలైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. ఈ విషయంలో మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డాక్టర్లు కేవలం వైద్యసేవలకే పరిమితం కాకుండా గ్రామాల్లో హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సూచించారు. ప్రసవాల విషయంలో కూడా అనవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అనవసరమైన శస్త్ర చికిత్సలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వచ్ఛంద సంస్థలు, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో పని చేస్తూ కార్యాచరణ రూపొందించుకుని ప్రజలకు అవగాహన కలించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వైద్యాధికారులు మాట్లాడుతూ గుండె తర్వాత శరీర అవయవాలలో గర్భసంచికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ఇద్దరు పిల్లల తర్వాత దాని ప్రాధాన్యత లేదని తొలగించడం వల్ల హార్మోన్ల ప్రభావంతో ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశాలున్నట్లు వివరించారు. శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా గర్భసంచిని తొలగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి సాంబశివరావు, ఏరియా ఆస్పత్రి జిల్లా కోఆర్డినేటర్ కోట్యానాయక్, స్వచ్ఛంద సంస్థ చీఫ్ సూర్యప్రకాశ్, డాక్టర్లు కామేశ్వరి, వసుంధర, ఐఎంఏ అధ్యక్షుడు గిరిధర్, జయలక్ష్మి, పరిపూర్ణాచారి, కృష్ణ చైతన్య, జయలక్ష్మి పాల్గొన్నారు.

సాగర్ సమాచారం



పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:539.40అడుగులు
ఇన్‌ఫ్లో	:2,444క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:19,347క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,258క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,438క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:257క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,200క్యూసెక్కులు
జలవిద్యుత్	:నిల్ క్యూసెక్కులు
డైవర్శన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:184క్యూసెక్కులు

మూసీ సమాచారం



పూర్తిస్థాయి నీటి మట్టం	: 645 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:641.82 అడుగులు
ఇన్‌ఫ్లో	: నిల్
ఔట్‌ఫ్లో	: నిల్
కుడి ప్రధాన క్వాలకు	: 305 క్యూసెక్‌లు
ఎడమ ప్రధాన కాల్వకు	:330 క్యూసెక్‌లు
పట్టణ ప్రజల తాగునీటి కోసం	:10క్యూసెక్‌లు

రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

సాక్షి, యాదాద్రి : భూసేకరణలో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్ట్‌ల భూసేకరణలో రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారంపై ఆర్డీఓలు, సంబంధిత ఇంజనీర్లు, భూసేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్ట్‌ల భూసేకరణ ఎంత మేరకు జరిగిందనే వివరాలను, రైతులు చెల్లించాల్సిన పరిహారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో ఎక్కడ ఏ స్థాయిలో పనులు జరుగుతున్నాయో సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, డీఆర్‌ఓ రావుల మహేందర్‌రెడ్డి, ఆర్డీఓలు ఎంవీ భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శివాజీ, ఆయా ప్రాజెక్ట్ డీఈలు పాల్గొన్నారు.

ఉర్సు షురూ



- మొదటి రోజు గంధం ఊరేగింపు
- ముతవల్లీలకు గంధాన్ని అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, కంచర్ల తదితరులు

నల్లగొండ : గంధాన్ని మోసుకొస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నల్లగొండ కల్చరల్:

నల్లగొండలోని లతీపుల్లాషాఖాద్రీ ఉర్సు షురూ అయింది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం స్థానిక లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్ద గంధం ఊరేగింపును ఆహ్వానించిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఆర్డీఓ వెంకటాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మెట్ల వద్ద గంధాన్ని అందుకుని లతీఫ్‌సాహెబ్ ముతవలీలకు గంధాన్ని అందజేశారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో గల మదీనా మసీదులో పట్టణ ప్రముఖులు గంధం ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపు క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ రోడ్డు నుండి లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, మెరుగు గోపి, పిల్లి రామరాజు, జమాల్‌ఖాద్రీ, ఇంతియాజ్ అలీ, సమి, జియావుద్దీన్, హన్ను, సైదిరెడ్డి, బషారతుల్లాఖాద్రీ, అఫాన్‌అలీ, జమాల్‌ఖాద్రీ, లతీఫ్, ఇబ్రహీం, అల్లి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.





గంధాన్ని మోసుకొస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు కంచర్ల, చాడ, ముస్లింల విన్యాసం



అలంకరణ వస్తువులను చూస్తూ..



ఆటబొమ్మలను చూస్తున్న పిల్లలు

ఆధ్యాత్మికం



పాదరక్షలు కొనుగోలు చేస్తున్న స్థానికులు



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న మహిళలు



నకిరేకల్ : నిర్మాణంలో నిమ్మ మార్కెట్, (ఇన్‌సెట్‌లో) పూర్తికావొస్తున్న దుకాణ సముదాయ పనులు

నిమ్మ రైతుల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూసిన నిమ్మ మార్కెట్ త్వరలో రైతులకు అందుబాటులోకి రానుంది. నిలకడ లేని ధరల నడుమ కొట్టుమిట్టాడిన రైతన్న ఇక.. నిమ్మలం కానుండు. దళారుల బెడద నుంచి ఉపశమనం లభించనుంది. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో నిర్మితమవుతున్న మార్కెట్ రాష్ట్రంలోనే ఏకైక నిమ్మ మార్కెట్‌గా పేరొందనుంది.

ఇక.. నిమ్మలం!

త్వరలో రైతులకు అందుబాటులోకి నకిరేకల్ నిమ్మ మార్కెట్

- రెండు నెలల్లో పూర్తికానున్న మార్కెట్ భవన నిర్మాణ పనులు
- సాకారంకానున్న రైతుల చిరకాల కల
- తప్పనున్న దళారుల బెడద

నకిరేకల్:

ప్రభుత్వం నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. 2016 అక్టోబర్ 24న మార్కెట్ నిర్మాణ పనులకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం విధితమే. నకిరేకల్ శివారులోని చీమలగడ్డలో హైదరాబాద్ – విజయవాడ, నకిరేకల్– రేణికుంట జాతీయ రహదారులకు సమీపంలో మార్కెట్ నిర్మిస్తున్నారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం పూర్తి కాగా గోదాంకు సంబంధించి పిల్లర్లు, షాపుల పనులు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న రెండు పెద్ద గోదాములను నిర్మిస్తున్నారు. వీటితో పాటు రైతు విశ్రాంతి గృహం, 22 దుకాణాల పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయి.

పనులపై ప్రత్యేక దృష్టి

నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గతేడాది నిమ్మ ధరలు పూర్తిగా పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినందున మార్కెట్ ప్రారంభం అయితే ధరల పరిస్థితి ఎలా ఉంటుందని సీఎం ఆరా తీశారు. ఏది ఏమైనా ఇక్కడికి వచ్చే నిమ్మ రైతులకు ధరల విషయంలో అన్యాయం జరగకుండా శాశ్వతంగా మంచి ధర కల్పించే విధంగా అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమ్మరసం, తొక్కల ఉత్పత్తులకు ఉన్న అవకాశాల గుర్తించి అలాంటి పరిశ్రమలను స్థానికంగా ఏర్పాటు చేసి నిమ్మ రైతులకు ఎల్లప్పుడు మంచి ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి సీఎం సూచించినట్లు సమాచారం.

నిలకడ లేని ధరలు

నిమ్మధరలు నిలకడ లేకపోవడం, ఎప్పుడు పెరుగుతుందో.. తగ్గుతుందో.. తెలియని పరిస్థితి. బస్తా 150లోపు మించి ధర పలకడం లేదు. రైతులకు ధర గిట్టుబాటు గాక నష్టాల కడలిలో మగ్గుతున్నారు. కొందరు రైతులు నిమ్మకాయలను కాల్వల్లో పారబోస్తున్నారు. మరికొందరు రైతులు చెట్లమీద కాయలు తెంపకుండా వదిలేస్తున్నారు. కావున నిమ్మ మార్కెట్ పూర్తయితేనే తమ బాధలు తీరనున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

నిమ్మ రైతులకు ఉపయోగం

నిమ్మకు రాష్ట్రంలోనే ఎక్కడ మార్కెట్ వసతి లేదు. ఎగుమతులన్నీ ప్రైవేటు వ్యక్తులే నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ ఆజమాయిషీ ఏమీ ఉండదు. బయట ధరలు ఇక్కడి రైతులకు తెలియనివ్వరు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఏ రోజు ధర ఆరోజే నిర్ణయిస్తారు. కోట్ల రూపాయల వ్యాపారం అంతా తెల్లకాగితాలపైనే జరుగుతుంది. నిమ్మ వ్యాపారంలో నూటికి 14శాతం రైతుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కొందరు దళారీలు రైతుల నుంచి సరుకులు కొనుగోళ్లు చేసి డబ్బులు చెల్లించకుండా ఉడాయించిన సంఘటనలు కూడా ఉన్నాయి. గతంలో నకిరేకల్ ప్రాంత రైతులు రూ.70లక్షలు కూడా నష్టపోయి పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టారు.

మార్కెట్‌తోనే కష్టాలు దూరం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40వేల ఎకరాల్లో నిమ్మ తోటలు సాగవుతున్నాయి. ఏటా రూ.300 కోట్లపైగా వ్యాపారం జరుగుతుంది. ఏటా 2.50 లక్షల టన్నులకు పైగా నిమ్మ దిగుబడులు వస్తున్నాయి. నిమ్మ తోటలు గణనీయంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నిండా మునుగుతున్నారు. నకిరేకల్ నిమ్మ మార్కెట్ పూర్తయితే రైతుల కష్టాలు ఇక దూరం కానున్నాయి.

ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తాం..



నకిరేకల్‌లో రూ.2.50కోట్లతో నిర్మిస్తున్న నిమ్మ మార్కెట్ నిర్మాణ పనులు ఈనెలాఖరుకు పూర్తి కానున్నాయి. శంకుస్థాపన చేసిన ఐదు మాసాల్లోనే పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఈ మార్కెట్ ప్రారంభమైతే నిమ్మ రైతులకు కొంత మేర ఊరట లభించనుంది. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపడుతున్నాం.

- వెంకన్న, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్

ఇచ్చిన హామీని నెరవేర్చా..



ఎన్నికల హామీల్లో భాగంగా ఈ ప్రాంత నిమ్మ రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చా. నకిరేకల్‌లోని చీమలగడ్డలో నిమ్మమార్కెట్ వచ్చేనెలలో అందుబాటులోకి రానుంది. ఇక నిమ్మరైతుల ఆశలు ఫలించనున్నాయి. గత పాలకులు నిమ్మ రైతుల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదు.

- వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

ఫ్యామిలీ.. సర్కస్!

- పొట్టకూటికి ఊరూరా తిరిగి విన్యాసాలు చేస్తున్న కుటుంబం
- దాతలు ఇచ్చే డబ్బులే వారి జీవనాధారం
- కళాకారులను ఆదుకోవాలని వినతి



మూడు బిందెలు మోస్తూ సైకిల్ తొక్కుతూ..

బతుకు చిత్రం

నడిగూడెం(కోదాడ):

వీధినాటకాలు అంతరించిపోతుండడంతో సర్కస్‌నే జీవనాధారంగా ఎంచుకుంది ఆ కుటుంబం. నాడు తమ తాతాముత్తాలు నేర్పిన పలు విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది. ఒకచోట కాదు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఈ సర్కస్ విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది.

పొట్టతిప్పలకు..

అనంతపురం జిల్లా కదిరి మండలం ఎదురుదొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సిందె కుల్లాయప్పది. తమ వంశస్తులు నేర్పిన సర్కస్‌లో పలు రకాల విన్యాసాలను నేర్చుకుని ఊరూరా తిరుగుతూ, కుటుంబ సభ్యులు ప్రదర్శనలు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ విన్యాసాలను తిలకించిన ప్రజలు ఇచ్చే కాస్తోకూస్తో ఆర్థికసాయంతో ఆ కుటుంబం పూట గడుస్తుంది.

విన్యాసాలు ఇవే..

నీటితో ఉన్న మూడు బిందెలతో సైకిల్ నడపడం, ముగ్గురిని సైకిల్ ఎక్కించుకుని తొక్కడం, అగ్ని సర్కస్, 100 కిలోల బండను ఎదురొమ్ముపై పగలగొట్టడం, 5 బైక్‌లతో జంపింగ్ చేయించడం, ఎడ్ల బండిని మీదనుంచి పోనివ్వడం, ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవ సమాధి తదితర విన్యాసాలు చేస్తున్నారు.



ఎడ్లబండితో చేస్తున్న విన్యాసం



మహిళ పైనుంచి బైక్‌ను పోనిస్తూ..


30 ఏళ్లుగా చేస్తున్నాం



నా చిన్నతనాన మా తాతలు తోలుబొమ్మలాటలు, బుర్ర కథలు, హరికథలు చెప్పేవారు. వారి తరం తర్వాత వాటికి ఆదరణ కరువవడంతో సర్కస్ నేర్చుకుని 30ఏళ్లుగా ప్రదర్శనలు ఇస్తూ జీవనం కొనసాగిస్తున్నాం.

- సిందె కుల్లాయప్ప

కళాకారులను ఆదుకోవాలి



ప్రస్తుతం సర్కస్‌లు కూడా అంతరించిపోతున్నాయి. పొట్ట నింపుకోవడానికి ప్రమాదకరమైన విన్యాసాలు ప్రదర్శిస్తున్నాం. మా లాంటి కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. సర్కస్‌ను భావితరాల వారికీ నేర్పుతాం.

- సాయికృష్ణ

విన్యాసాలు అలవాటయ్యాయి



చిన్ననాటి నుంచి విన్యాసాలు చేయడం అలవాటైంది. ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవసమాధిగా ఉండడం చాలా శ్రమతో కూడినది. ఇవన్నీ పొట్ట తిప్పల కోసం చేసుకుంటున్నాం.

-గంగోత్రి

ముగ్గురు రాజుల పండుగకు ముస్తాబు

- నేటినుంచి కేతేపల్లి జపమాల చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు
- మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు

కేతేపల్లి(నకిరేకల్):

ముగ్గురు రాజుల పండగ(క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు) నిర్వహణకు కేతేపల్లి జపమాలమాత చర్చి ముస్తాబైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పండగ సందర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు, పూలమాలలు, కాగితాలతో చర్చిని అందంగా అలంకరించారు. చర్చి ఆవరణలో మేరిమాత గుహ, ఫౌంటేన్, పశువుల పాకలను అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే సంఘటనను తెలిపేదే క్రీస్తుసాక్షాత్కారం. క్రీస్తు సాక్షాత్కారానికి ప్రతీకగా 1956లో రాష్ట్రంలోనే మొదటగా కేతేపల్లిలో క్రీస్తు సాక్షాత్కార చర్చిని నిర్మించారు. నాటినుంచి ప్రతిఏటా జనవరి 5,6,7తేదీలలో కేతేపల్లి చర్చిలో ముగ్గురు రాజుల పండుగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.

- ఈ నెల 5న సాయంత్రం ఉత్సవాల ప్రారంభం, ముగ్గురు రాజుల నాటిక ప్రదర్శన, క్రీస్తుజన్మ వృత్తాంతాన్ని తెలిపే ప్రసంగాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- 6వ తేదీన జిల్లా బిషప్ సందేశం, మత గురువులు, మతకన్యల ప్రత్యేక పూజలు, సాయంత్రం క్రీస్తుకు కొవ్వొత్తుల సమర్పణ, జెండా ప్రదర్శన.
- 7న శాంతి ప్రదర్శన, దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సవాల్లో జిల్లాతో పాటు పొరుగు జిల్లాల్లోని వివిధ చర్చిల ఫాదర్లు, మతకన్యలు, అధిక సంఖ్యలో హాజరవుతారు.



చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననపాక



అందంగా అలంకరించిన చర్చి లోపలిభాగం



విద్యుత్ వెలుగుల్లో కేతేపల్లి జపమాల చర్చి





ఆలేరు : ఆలేరులో ఎస్‌బీహెచ్ ఎదుట ఇష్టానుసారంగా ఖాతాదారులు ద్విచక్ర వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో అక్కడ రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99485 38525

ప్రమాదకరంగా ట్యాంక్‌లు

- పట్టించుకోని అధికారులు
- రూ.లక్షల నిధులు వృథా

యాదగిరిగుట్ట :

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కోసం నిర్మించిన నీటి ట్యాంకులు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతాయో తెలియడం లేదు. నిర్మాణాలు జన సంచార ప్రదేశాల్లో ఉండటంతో పెచ్చులు ఊడిపడుతూ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రమాదకర ట్యాంకులను పలుమార్లు స్వయంగా ఆర్‌డబ్ల్యూస్ అధికారులు చూసి వెళ్లినా ప్రయోజనం లేదు. మండలంలోని గ్రామాల్లో సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన ట్యాంకులు ఇప్పుడు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షానికి తడిస్తే చాలు పెచ్చులూడి కిందపడుతున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.



మల్లాపురంలో శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంక్

నాసిరకం నిర్మాణాలే కారణం

కొద్ది సంవత్సరాల క్రితం నిర్మించిన నీటి ట్యాంకులు అప్పుడే శిథిలావస్థకు చేరుకోవడానికి కారణం నాణ్యత లేకపోవడమేనని ఆరోపణలున్నాయి. ఒకొక్క ట్యాంక్‌కు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్యాంకులకు లీకేజీ ఉండటంతో నీళ్లు వృథాగా పోతున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న ట్యాంకులను తొలగించి కొత్తవి నిర్మించాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్‌లు పూర్తి స్థాయి నాణ్యతతో చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మారింది

గ్రామంలో మంచినీటి ట్యాంక్ ప్రమాదకరంగా మారింది. గాలి దుమారం, వర్షాలు వచ్చినప్పుడు పెచ్చులూడి పడుతుంది. దీంతో ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోననే భయం వేస్తుంది.



గతంలో అధికారుల దృష్టికి సైతం ఈ విషయాన్ని తీసుకెళ్లాం. ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పెచ్చులూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలకు భరోసా కలిగించాలి.

– ఎండీ.బషీరుద్దీన్, మల్లాపురం

న్యూస్ బాక్స్

శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు



మోటకొండూర్ : అయ్యప్ప మాలధారులు గురువారం శబరిమలకు వెళ్లారు. స్థానిక శ్రీరామలింగేశ్వరస్వామి సన్నిధానం నుంచి భాస్కరుణి రఘునాథరాజు, మార్గం వెంకటేష్, బచ్చ శ్రీశైలం గురుస్వాముల ఆధ్వర్యంలో 60 మంది స్వాములు శబరిమల యాత్రకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వెళ్లిన స్వాములకు మోహన్ గురుస్వామి ఇరుముడిని కట్టి స్వామి భజనల మధ్య సాగనంపారు. అంతకు ముందు రోజు స్వాములు గణపతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగాల మల్లేష్‌గౌడ్, బొలగాని శ్రీధర్, కొప్పు శ్రీను, లోడె రాజు, భాస్కరుణి వంశీధర్‌రాజ్, వట్టిపల్లి శ్రీను, గుండేటి నర్సింహ, జంపాల నాగచందర్ పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని అయ్యప్ప స్వాములు శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఇరుముడులు కట్టుకొని గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు పత్తిపాటి హన్మంత్‌రావు, కట్కూరిరాజుగౌడ్, పత్తిపాటి రఘురాం, కళాశికం అమరేందర్, కేశవరెడ్డి, నాగరాజు, జంగయ్య, గణేశ్, పత్తిపాటి సునిల్, పారిజాత పాల్గొన్నారు.



భీమా–కోరేగావ్ ఘటనపై నిరసన



ఆలేరు : మహారాష్ట్రలోని భీమా–కోరేగావ్ ఘటనను నిరసిస్తూ ఆలేరులో ఎమ్మార్పీఎస్, పూలే అంబేద్కర్ జాతర, సీపీయూఎస్‌ఐ తదితర సంఘాల ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సాయిబాబా మాట్లాడుతూ మహారాష్ట్ర ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దాడుల్లో మృతిచెందిన దళిత కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుల రామన్, తుంగ కుమార్, మద్దెల తిరుపతి, బొడ్డ మహేశ్, సుంచు దేవయ్య, కొల్లూరు వెంకటేశ్, గ్యార నరేశ్, బైరపాక నాగరాజు, సంగి స్వామి, మద్దెపాక కృష్ణ, ఉమేశ్, సిద్దిరాజు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం) : ఈనెల 6,7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కూరెళ్ల రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరికుంట్ల గణేష్, నాయకులు గంగారపు చంద్రయ్య, కొంపెల్లి వెంకన్న, పరుశురాములు, నర్సింహ, శ్రీధర్, గట్టు శంకర్, దశరథ పాల్గొన్నారు.

అనుమతిలేని నిర్మాణాలను నిలిపివేయాలి



రాజాపేట : మండల కేంద్రంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న చర్చి పనులను నిలిపివేయాలని కోరుతూ గురువారం మండల దళితసేన నాయకులు ఇన్‌చార్జి ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అనుమతి లేకుండా చర్చి నిర్మాణం చేస్తున్నారని, ఇప్పటికే గ్రామంలో ఐదు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఓ వైపు క్రిస్టియన్లు అని చెప్పుకుంటూ మరోవైపు ఎస్సీ ధ్రువీకరణ ప్రతాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇకముందు అలా జారీ చేయకూడదని కోరారు. వినతి ప్రతం అందజేసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ కోయ ఉపేందర్, దళిత సేనా నాయకులు రాంగాళ్ల శ్రీను, గుర్రం నర్సింహులు, ఎర్రగోకుల వినోద్, డప్పు చిన్నా, కనకయ్య, దేవదాస్, కృష్ణ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

విద్యార్థులకు అనుకూలంగా బస్సులు నడపాలి



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల నుంచి భువనగిరిలో గల వివిధ కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలి. రాజాపేట నుంచి యాదగిరిగుట్టకు బస్సులు వచ్చే క్రమంలో గౌరాయపల్లి, మాసాయిపేట, సైదాపురం గ్రామాల్లో విద్యార్థులకు బస్సుల్లో చోటు ఉండటం లేదు. దీంతో ఫుట్‌బోర్డు, టాప్‌పై ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఆర్టీసీ అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి.

– బబ్బూరి శ్రీధర్, యాదగిరిగుట్ట

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మంద కృష్ణ అరెస్ట్‌పై నిరసన



ఆలేరు : ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులు



యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఆలేరు :

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బైరపాక విజ్ఞేశ్, కందుల రమేశ్, కందుల పరుశురాములు, నెల్లుట్ల మహేశ్, రవి, ఉర్మిల, శ్రీధర్, మమత, భవాణి, కళ్యాణి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే విడుదల చేయాలి

యాదగిరిగుట్ట : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న మంద కృష్ణను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, ఆయన్ని వెంటనే విడుదల చేయాలని ఆ రిజర్వేషన్ సమితి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్‌మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ అరెస్టును నిరసిస్తూ యాదగిరిగుట్ట ప్రధాన రహదారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. మండల అధ్యక్షుడు బూడిద జానీ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాకల ప్రవీణ్, మండల ఇన్‌చార్జీ బర్ల శివయ్య, అధికార ప్రతినిధి గోపి శ్రీను, ప్రధాన కార్యదర్శి సుంచు ప్రేమ్, నాయకులు బూడిద భాస్కర్, బాకి మొగులయ్య, సుంచు యాకయ్య, నవీన్, ప్రభాకర్, రాజు, నవీన్, నర్సింహ పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ నాయకుల రాస్తారోకో

రాజాపేట : ఎస్సీ వర్గీకరణ కోసం దీక్షచేస్తున్న ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్విహించారు. మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, మండల నాయకులు వల్లూరి ప్రభాకర్, మోత్కుపల్లి ప్రవీన్ కుమార్, రాంగాళ్ల శ్రీను,ఉపేందర్, కనకయ్య పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



రాజాపేట : మండల కేంద్రానికి చెందిన ఐరేణి సాయిలు (48) కనిపించకుండా పోయాడని గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. సాయిలు తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్‌కు వెళ్లి జనవరి 1న తిరిగి స్వగ్రామం రాజాపేటకు రావడానికి ఆటో ఎక్కాడు. ఇప్పటివరకు ఇంటికి రాలేదని, ఆయన కోసం బంధువుల ఇళ్లు, పలు చోట్ల వెతికినా ఫలితం లేకపోయిందని తెలిపారు. సాయిలు ఇంటినుంచి వెళ్లే సమయంలో నల్ల పాయింట్, తెల్లని గీతల చొక్కా, చేతికి వాచ్ ధరించి చామనచాయ రంగుతో పొట్టిగా ఉంటాడని తెలిపారు. ఆచూకీ లభిస్తే 8686469657 గల ఫోన్ నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్‌లో ఆధార్ కేంద్రాన్ని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ధారవత్ హరినాయక్ గురువారం ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల పాటు ఆధార్ కేంద్రం గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు ఆంజనేయులు, రాజు, లక్ష్మన్, పోచ్చయ్య పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

మోటకొండూర్ : మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి బారినపడకుండా పశువైద్యుడు రాంమ్మోహన్‌రెడ్డి టీకాలు వేశారు. మానిటరింగ్ ఆఫీసర్ రమేష్, గ్రామసర్పంచ్ పెంటయ్యగౌడ్, క్రాంతిరేఖ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి



తుర్కపల్లి : గంధమల్ల ప్రాజెక్ట్ కింద నష్టపోతున్న రైతులను పూర్తిగా ఆదుకున్న తర్వాతనే పనులు చేపట్టాలని బీజేపీ ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాద్రాది నుంచి తుర్కపల్లి రోడ్డు ప్రమాదకరంగా మారిందని, ప్రభుత్వ వెంటనే రోడ్డును నిర్మించకపోతే భారీ ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. యాటపెంటయ్య,కొక్కొండ లక్ష్మీనారాయణ, ఔషగాని రాములు, ఆకుల సైదులు, కనకయ్య, బాలరాజు, ఆకుల రమేశ్, కిరణ్ పాల్గొన్నారు.

ఫ్యాన్ల బహూకరణ

రాజాపేట : మండల కేంద్రంలోని గ్రంథాలయానికి గురువారం మండల టీఆర్ఎస్ అధికార ప్రతినిధి సందిల భాస్కర్‌గౌడ్ ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు బహూకరించారు. గ్రంథపాలకుడు చిరిగె రుకోధర్, పాండలవుల భిక్షపతి, గుర్రం నర్సింహులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న స్వామి గౌడ్ (ఆత్మకూర్ ఎం), మహేందర్‌రెడ్డి (గుట్ట), పీఆర్‌టీయూ నేతలు (రాజాపేట)

వాసాలమర్రిలో అడవి దగ్ధం



తుర్కపల్లి : మండలంలోని వాసాల మర్రిలో శుక్రవారం వేకువజామున ఆడవికి నిప్పంటుకొని భారీగా మంటలు చెలరేగాయి. దీంతో సుమారు 50 ఎకరాల కంచెగడ్డి అగ్నికి ఆహుతైంది. మంటలు చూసి స్పందించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి తెలియజేయడంతో వారు వచ్చి మంటలను ఆర్పడంతో మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించలేదు.

శ్మశానవాటిక పనులు ప్రారంభం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని నర్సాపురంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులను ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీభాను ప్రకాష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భాగ్యశ్రీ మాట్లాడుతూ శ్మశాన వాటిక నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ కావటి ఉప్పలయ్య, ఎంపీడీఓ గోరింతల అంబబాయి, ఏపీఓ బి. రమేష్, ఈసీ గోవర్ధన్, రాజు, కాంబోజు భాను పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు అదుపు



ఆత్మకూరు(ఎం) : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని రామన్నపేట సీఐ ఎన్. శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట సర్కిల్ పరిధిలో వలిగొండ, ఆత్మకూరు (ఎం), మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట పోలీస్‌స్టేషన్‌ల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తి అయిందని చెప్పారు. ఆయన వెంట ఎస్ఐ కనకటి యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ వీరభద్రారెడ్డి, సిబ్బంది మహ్మద్, రమేష్ ఉన్నారు.

ఎమ్మెల్సీ శంభీర్‌పూర్‌రాజు జన్మదినం

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఎమ్మెల్సీ శంభీర్‌పూర్ రాజు జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ యువజన విభాగం నాయకులు ఆవుల సాయి సమక్షంలో స్థానిక వైకుంఠద్వారం వద్ద కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ ఇంటికి వెళ్లి శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పట్టుశాలువాతో పాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఆవుల శ్రీనివాస్, కవిడే మహేందర్, శివరాత్రి మహేష్, నరేష్, అర్జున్, విజయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

12న మండల పరిషత్ సమావేశం

ఆత్మకూరు(ఎం) : ఈనెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గోరింతల అంబబాయి గురువారం విలేకరులకు తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరుగు సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో వచ్చే వర్షాకాలంలో ప్రతి గ్రామానికి 40 వేలకుపైగా మొక్కలు నాటాలని ఎంపీపీ గడ్డమీది స్వప్న, జెడ్పీటీసీ కర్రె కమలమ్మ అన్నారు. యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ భారత్ మిషన్, తెలంగాణకు హరితహారం, ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వచ్చే వర్షాకాలంలో అధికంగా మొక్కలను నాటాలని పేర్కొన్నారు. వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న మండలంగా జిల్లాలో స్థానం సంపాధించాలని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్పీ వెంకన్న, ఎంపీడీఓ మంగళంపల్లి సాంబశివరావు, ఈఓపీఆర్డీ నర్సయ్య, వైస్ ఎంపీపీ తోటకూరి నర్సయ్య, ఏపీఓ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రైతు పక్షపాతి : శ్రీనివాస్‌రెడ్డి

రాజాపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాపై మండల టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతారెడ్డి ఫ్లెక్సీకి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, అధికార ప్రతినిధి సందిల భాస్కర్‌గౌడ్, బిల్ల శ్రీను, మ్యాక వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు చామకూరు గోపాల్‌గౌడ్, గుంటి కృష్ణ, వెంకట్‌రాంరెడ్డి, రాములు నాయక్, దాచపల్లి శ్రీను పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సాంబశివరావు

అంశం : ఆసరా పింఛన్లు

ఎంపీడీఓ, యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట : మండల పరిధిలో ఆసరా పింఛన్ల అమలు, ఎదురవుతున్న ఇబ్బందులు తదితర విషయాలను ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు.

సాక్షి: మండలంలో ఆసరా పింఛన్లు సమయానికి వస్తున్నాయా?

ఎంపీడీఓ : ఇటీవల కాలంలో బ్యాంక్‌లో డబ్బులు లేక పోస్టాఫీసులకు చేరడం లేదు. గత మూడు నెలల క్రితం రెగ్యూలర్‌గా పింఛన్ డబ్బులు ఇచ్చాం.

సాక్షి : మండల వ్యాప్తంగా ఎంత మంది పింఛన్‌దారులున్నారు?

ఎంపీడీఓ : మండల వ్యాప్తంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగులతో పాటు తదితరులు 7,103 మంది పింఛన్ లబ్ధిదారులున్నారు.

సాక్షి : ఇప్పటి వరకు ఎంత మందికి పింఛన్ వచ్చింది. ఎంత డబ్బు ఇచ్చాయి?

ఎంపీడీఓ : ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 1,943 మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఇందులో రూ.88 లక్షల 10వేలకు గానూ రూ.22 లక్షల 57వేలు మాత్రమే పింఛన్ డబ్బులు వచ్చాయి.

సాక్షి : ఇంకా ఎంత మందికి పింఛన్ రావాలి. ఎంత డబ్బు రావాల్సి ఉంది?

ఎంపీడీఓ : మండలంలో ఇంకా 5,160 మందికి పింఛన్ రావాల్సి ఉంది. ఇందులో రూ.65 లక్షల 59వేలు పెండింగ్‌లో ఉన్నాయి.

సాక్షి : పింఛన్లలో జాప్యం జరగడానికి కారణాలు ఏమిటీ?

ఎంపీడీఓ : గత మూడు, నాలుగు నెలల నుంచి బ్యాంకుల నుంచి వచ్చే డబ్బులు బీపీఎంలకు రాకపోవడంతో జాప్యం జరుగుతుంది. సకాలంలో పింఛన్‌లు ఇప్పించే విధంగా కృషి చేస్తాం.

● చెత్తను తొలగించరూ..



అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ గోడ వెంట చెత్త వేయడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో పిల్లలకు జ్వరం, దురద వంటి వ్యాధులు ప్రబలే అవక్శం ఉంటుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి చెత్తను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46241

పొంచి ఉన్న ముప్పు

● శిథిలావస్థలో కల్వర్టులు ● పట్టించుకోని అధికారులు

మోత్కూరు :

మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై ఉన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. దశాబ్దాల క్రితం వేసిన కంకర, మట్టి రోడ్ల మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహన దారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. మంలంలోని సదర్శాపురం – పెద్ద పడిశాల, కొండాపురం – రామారం, పొడిచేడు – ముశి పట్ల, అనాజిపురం, పాటిమట్ల – సదర్శాపురం వెళ్లే రోడ్లపై కొన్ని సిమెంట్ గూనలతో, మరికొన్ని రాళ్లతో నిర్మించారు. సదర్శాపురం ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న కల్వర్టును రాతి కడీలతో నిర్మించారు. ప్రస్తుతం అవి విరిగి పోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏమాత్రం భారీ వాహనాలు వెళ్లినా కల్వర్టు కుప్పకూలిపోయే ప్రమాదం ఉంది. అదే వి ధంగా మండలంలోని పలు గ్రామా ల్లో శిథిలావస్థకు చేరిన కల్వర్టులకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కల్వర్టుపై పడిన రంధ్రం

శిథిలావస్థకు చేరిన కల్వర్టు

పట్టించుకోవడం లేదు



గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద దెబ్బతిన్న కల్వర్టును అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. మోరీపై కప్పుగా వేసిన రాతీ కడీలు విరిగిపోయాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని భయంగా ఉంది. అధికారులు స్పందించి కొత్త కల్వర్టు నిర్మించాలి.

– సూరారం భాస్కర్, సదర్శాపురం

న్యూస్ బాక్స్

సకాలంలో వైద్యం అందించాలి



రామన్నపేట : స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా కృషి చేయాలని టీఆర్ఎస్వీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రి ఆవరణలోని మడిగెల అద్దెలను చెల్లించి ఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్, కార్యదర్శి చిన్నపాక ప్రభాకర్, ఉపేందర్, సాయికుమార్, పృధ్వీరాజ్, ప్రణీత్, చింటూ, భరత్, నరేష్, రాకేష్ ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 19, 20, 21 తేదీల్లో నల్లగొండలో జరిగే ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోకన్వీనర్ బోయిన వంశీ కోరారు. గురువారం స్థానికంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభలకు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు మారగోని అజయ్, దోర్నాల ప్రేమ్, బద్దం వంశీ, కేసాని సాయిబాబు, వంశీ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు

అడ్డగూడూరు : రాష్ట్రీయ బాలల స్వస్తీయ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు డాక్టర్ దీపక్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీల్లో ఉన్న 20 మంది చిన్నారులకు దంత, కంటి, పోషకలోపాలు, చెవి, మానసిక వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కల్యాణి, శ్వేత, రాములమ్మ, సోమనాగేశ్వరి పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్‌నారాయణపురం : పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పలువురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. గుజ్జ గ్రామానికి చెందిన బంగారు నర్సింహకు రూ.16 వేలు, ఎర్ర పాపమ్మకు రూ.12 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచకొండ రాజు, టీఆర్ఎస్వీ నియోజకవర్గ కార్యదర్శి కడ్తాల కృష్ణ, నాయకులు బంగారు వెంకటేష్, సైదులు, బాబు, నవీన్ ఉన్నారు.

నీటి వృథాను అరికట్టాలి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారిణి

చౌటుప్పల్ : నీటి వృథాను అరికట్టేందుకు రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారిణి చల్లా అనురాధారెడ్డి సూ చిం చారు. మండలంలోని పీపల్‌పహాడ్‌లో గురువారం ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడికక్కడ నీటిని సంరక్షించుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొండలు, గుట్టల ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటిని పాంపాండ్‌లు, చెక్‌డ్యాంలలోకి మళ్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ యాదగిరి, సర్పంచ్ మంతినాయక్, ఉపసర్పంచ్ తాళ్ల యాదగిరి, విస్తరణాధికారి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి రామలింగం, రైతులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన సీపీఐ పోరాటం

రామన్నపేట : సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ తెలిపారు. గురువారం రామన్నపేట, సిరిపురం గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం రామచంద్రం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, ఎస్ఆర్ నర్సింహాచారి, ఏనూతుల రమేష్, కడమంచి జగన్నాథం, ఎల్.సుగుణమ్మ, మాంద్ర శేఖర్ పాల్గొన్నారు.



లోకల్ వాయిస్


రోడ్లను బాగు చేయాలి



అడ్డగూడూరు : మండల కేంద్రంలోని, వివిధ గ్రామాల అంతర్గత రహదారు గుంతలమయంగా మారాయి. ఈ రోడ్లపై ద్విచక్రవాహనాలు, ఆటోలు ప్రయాణించాలంటే ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి అంతర్గత రహదారులు బాగు చేయాలి.

– ఎస్.రాములు, కంచనపల్లి

స్పీడ్‌బ్రేకర్లు నిర్మించాలి



అడ్డగూడూరు : మండల కేంద్రం నుంచి మంగమ్మగూడెం వెళ్లే రోడ్డులోని ప్రధాన కూడలి వద్ద వాహనాలు అతివేగంగా వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ఈ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలను నివారించవచ్చు.

– తుప్పతి శ్రీశైలం, అడ్డగూడూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



హలో : అంజిరెడ్డి
ఎంసీఏ : శ్రీనివాస

ఆత్మగౌరవంతో జీవించాలి

డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్

రామన్నపేట :

మహాఆదిగలు ఆత్మగౌరవంతో జీవించాలని దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. విశారదన్ మహారాజ్ చేపట్టిన పాదయాత్ర గురువారం మండలంలోని వెల్లంకి, ఇంద్రపాలనగరం, బోగారం గ్రామాల మీదుగా సాగింది. ఆయా గ్రామాల్లో పాదయాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సమన్వయకర్త దుర్గాప్రసాద్ మహారాజ్, సర్పంచ్ నకిరేకంటి స్వప్న, ఎర్రోళ్ల నర్సింహ, జినుక యాదయ్య, బర్ల రవి, మహేష్, గూని నరేందర్, లింగయ్య, బర్ల గణేష్, శ్రీనివాస్, నరేందర్, రమేష్, స్వామి, సురేష్, నారసింహ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశారదన్ మహరాజ్

అయ్యప్పస్వాములకు అన్నదానం

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం మాల ధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, వీరమళ్ల యాదయ్య, అరుణ, పద్మావతి, సత్యనారాయణ, ఊడుగు రమేష్, గుజ్జుల రవీందర్ రెడ్డి, గజ్జల చంద్రశేఖర్, సుక్క సుదర్శన్, రాము పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాటం

చౌటుప్పల్ : ప్రజాసమస్యలపై టీమాస్ పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ కె.మల్లేశం తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన టీమాస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 19 వరకు విడతల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో అంజయ్య, గోవర్ధన్, శంకరయ్య, యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

'గ్రామజ్యోతి' సభ్యులకు అవగాహన

మోత్కూరు : గ్రామజ్యోతి కార్యాచరణ కమిటీ సభ్యులకు గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. శిక్షణను సభ్యులు వినియోగించుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ బయ్యని పి చ్చయ్య సూచించారు. స్వచ్ఛభారత్‌లో భాగం గా పారిశుద్ధ్యం, ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ, పోషకాహారం తదితర అంశాలపై టీఓ టీ సభ్యులు టి.మనోహరాచారి, చాడ మంజుల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ కుర్మిళ్ల ప్రమీళ, ఈఓఆర్డీ జి.సుజాత, పం చాయతీ కార్యదర్శి వై.లింగారెడ్డి పాల్గొన్నారు.

యాదయ్య సేవలు మరువలేనివి

చౌటుప్పల్ : మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ మా దాని యా దయ్య సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. యాదయ్య సంతాప సభను గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండు మల్లయ్య, ఎంఏ.రశీద్, చిక్క నర్సింహ, గడ్డం రఘుపతి, సంజయ్‌బాబు, నర్సింహ, బీపీ.రాములు, జేకే.దశరథ, బొడిగె ఆనంద్, శ్రీనివాస్, ఎల్లప్ప పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి



రామన్నపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ నాగన్న



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ సరస్వతి

రామన్నపేట : ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎస్ఐ బి.నాగన్న సూచించారు. స్థానిక కృష్ణవేణి హైస్కూల్‌లో ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకావొద్దని, సెల్‌ఫోన్ల జోలికి వెళ్లవద్దని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలను చదివి స్ఫూర్తి పొందాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, ఉపాధ్యాయులు రశీద్, రమేష్, జోసెఫ్, శ్యాం, నరేష్, శ్రీలత, ప్రసన్న, రాజమణి, రూప, జానకి, ఉమారాణి, గోపిశ్రీ, మాధవి పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

సంస్థాన్‌నారాయణపురం : పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను గురువారం స్థానికంగా ఎంపీడీఓ సరస్వతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏవీ.నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి ఎం. చలపతిరెడ్డి, నరసింహ నాయక్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, అండాలు, నీలబాయి, వెంకన్న, హరికిషన్‌రెడ్డి ఉన్నారు.

'సీపీఎస్' రద్దు చేసే వరకు పోరాటం

రామన్నపేట : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం చేస్తామని సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పెద్దబోయిన మణి తెలిపారు. ఈ నెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ ఆయుత ధర్మ దీక్షకు మండలంలోని సీపీఎస్ ఉద్యోగులంతా విధిగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో రాకేష్ భవానీ, పున్న సోమనాథ్, భద్రయ్య, రాములు, సురేష్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

'వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి'

చౌటుప్పల్ : స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సర్పంచ్ బొంగు లావణ్య సూచించారు. వివేకానంద వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘంలో ఏర్పాటు చేసిన క్రీడలను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సమాజాభివృద్ధిలో తమ వంతుగా పాలుపంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు జి.బాలనర్సింహ, బడుగు లక్ష్మయ్య, వనం ధనుంజయ, గుర్రం మార్కండేయ, గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, శివ, శ్రీకాంత్, విజయ్, రాఘవ, శ్రీనివాస్, అశోక్, గంగాధర్, రాజు, ఆదిత్య, రఘునాథ్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

సంస్థాన్‌నారాయణపురం : ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నిధులు రూ. రెండు లక్షలతో అల్లందేవిచెరువు గ్రామంలో నిర్మించే సీసీ రోడ్డు పనులకు గురువారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు దోనూరి నర్సిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జంగయ్య, సుర్వి జంగయ్య, శంకరయ్య, గుండు దశరథ, సుర్వి యాదయ్య, రాములు, యాదయ్య, నర్సింహ, వెంకటయ్య, లాలయ్య ఉన్నారు.



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

Zone Guide

సబ్‌స్టేషన్ పనులకు రేపు శంకుస్థాపన

మోత్కూరు : మండలంలోని అనాజిపురం, అడ్డగూడూర్ మండలంలోని చిన్నపడిశాల, మానాయికుంట గ్రామాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేయనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.యాకూబ్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

చేనేత అభివృద్ధికి కృషి చేయాలి

చౌటుప్పల్ : చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెంలో చేనేత కార్మికుల ఇళ్లను సందర్శించారు. వారితో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు కె.లింగయ్య, శంకర్, శేఖర్‌రెడ్డి, రవి, శ్రీను, సైదులు తదితరులు ఉన్నారు.

సామాజిక న్యాయమే లక్ష్యంగా పోరాటం

మోత్కూరు : సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు జనాభా నిష్పత్తి ప్రకారం ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో సమానాభివృద్ధి కోసం టీమాస్ పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాటూరి బాలరాజుగౌడ్ తెలిపారు. మండలంలోని రాగిబావి గ్రామంలో సమస్యల అధ్యయనంపై టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం పర్యటించారు. అనంతరం రాగిబావి, టీమాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జి.సందీప్, కన్వీనర్‌గా ఆర్.రాములు, కమిటీ సభ్యులుగా పి.రమేష్, బి.చిన్ననర్సయ్య, కె.వెంకన్న, స్వామి, చంద్రయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యాదగిరి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ దివ్యాంగుల కమిటీ సభ్యులు కోరారు. మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో గురువారం ఆ సంఘం సమావేశంలో నిర్వహించారు. సమావేశంలో వి.రాజేందర్, సాయి, రఘుపతి, దశరథ, ఖయ్యూం, సురేష్ ఉన్నారు.

ఇంటర్వ్యూ

మల్లారెడ్డి
అంశం : ఎరువులు
ఏఓ



సంస్థాన్ నారాయణపురం :

ప్రశ్న : ఎరువుల అమ్మకంపై నిబంధనలు మార్చారా?

జవాబు : ఎరువుల అమ్మకంలో కొత్త మార్పులు వచ్చాయి. డీబీటీ సిస్టంలో ఈ–పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలి.

ప్రశ్న : ఈ–పాస్ మిషన్‌తో అమ్మకాల ఎలాంటి లాభాలు?

జవాబు : ఈ–పాస్ మిషన్‌తో ఎరువులు అమ్మకాలు చేయడం వల్ల ఎలాంటి మోసాలు జరుగకుండా ఉంటాయి. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎరువుల రైతులకు అమ్మకంపైనే కంపెనీలకు వెళ్తుంది. అక్రమాలు చేయడానికి తావు ఉండదు.

ప్రశ్న : రైతులు ఏఏ పత్రాలు తీసుకురావాలి?

జవాబు : రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకెళ్లి, ఆ ఎరువుల దుకాణాల్లో ఎరువులు కొనుగోలు చేయాలి. ఆధార్‌కార్డు లేని వారి పాస్‌పుస్తకంతోనూ కొనుగోలు చేయవచ్చు.

ప్రశ్న : మండలంలోఈ–పాస్ మిషన్లు అందజేశారా?

జవాబు : లైసెన్సు పొందిన ప్రతి ఎరువుల దుకాణానికి ఈ–పాస్ మిషన్‌ను అందజేశాం. 1,2 చోట్ల సాంకేతిక సమస్యలు వచ్చాయి. త్వరలోనే పరిష్కరించనున్నారు.